తెలుగు అసోసియేషన్ సిడ్నీ
Telugu Association Sydney

# వాణి

తెలుగు అసోసియేషన్ సిడ్నీ

సంపుటి 27 సంచిక 107 జూన్ 2018

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



## విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి.......... 2

సెక్రెటరీ రిపోర్ట్ – సతీష్ వరదరాజ.......... 3

STA సీనియర్ సిటిజన్స్ రిపోర్ట్ - రవి సీతంరాజు.......... 5

పాఠకుల స్పందన / విజేతలు .......... 9

### శీర్షికలు

సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు.......... 12

వైద్య జ్యోతిష్యం - పి.వి.ఎల్.కె. ప్రసాద్.......... 15

జగద్గురువులు – మధు మద్దాలి.......... 19

పచ్చని చిలుకలు – ప్రణవి గొల్లపూడి .......... 21

తెలుగు వవ్యాకరణం – కట్టుపల్లి ప్రసాద్.......... 22

నమస్కారం విశిష్టత - బొగ్గవరపు మల్లికార్జునరావు.......... 27

ఇక్కడా-అక్కడా? - యర్రంశెట్టి శాయి .......... 30

సాహసవనిత - పెయ్యేటి శ్రీదేవి.......... 39

తన్నులబాబా– పెయ్యేటి రంగారావు .......... 43

సిడ్నీలో వివిడ్ కాంతులు - విజయ గొల్లపూడి.......... 48

సెల్లోలంతో కల్లోలం - అమరనాథ్ జాగర్లపూడి.......... 51

అన్నమయ్య ఆరాధనోత్సవాలు - గిరిధర్ తిరుమలై.......... 56

టొమేటోబాత్ - పెయ్యేటి శ్రీదేవి.......... 58

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |


# సంపాదకీయం

తెలుగు వాహిని జూన్ మాసంలోకి అడుగుపెడుతూ మిమ్మల్ని అందరినీ సంచిక చదవటానికి సాదరంగా ఆహ్వానిస్తోంది. శీతాకాలంలో ప్రస్తుతం సిడ్నీ వాసులను జాగృతపరచడానికి, Opera అందాలను ఆస్వాదించడానికి Vivid lights ఒక ఆకర్షణ. జూన్ నెల వచ్చింది అంటే ఇక 2018 ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తోంది. Time to get ready for our Income tax return submission.

సిడ్నీ Strathfield Baba temple 20వ బాబా మూర్తి స్థాపన ఉత్సవాలు long weekend లో జరుపుతున్నారు.

గత నెల వాహిని చదివిన సిడ్నీ మిత్రులు ముఖతః కలిసినపుడు వారి స్పందనను తెలియచేసారు. సంచిక చాలా బాగుంది, 'అ' అమ్మ భాష గొప్పతనం, జోక్స్, recipes, stories, వాహిని timely గా అందుతోందనీ వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. వాహిని చదువుతూనే తెలుగు ఎలా టైప్ చేయాలో SMART GURU ద్వారా తెలుసుకున్నామని తెలియచేసారు.

షిర్డీ సాయి భక్తులు ప్రతి నెల సాయి అనుభవాలు చదువుతూ భక్త బృందానికి WhatsApp ద్వారా వాహిని సంచిక forward చేస్తున్నామని తెలియచేసారు.

ఇంకా మిత్రులు భారతదేశం నుండి కూడా వారి స్పందనను తెలియచేసారు.

ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీ అమర్ నాథ్ జాగర్లపూడి మన సిడ్నీ వాహిని కోసం మానసిక వికాస, thought provoking మరియు విశ్లేషణాత్మక వ్యాసాలను అందించటానికి ముందుకు వచ్చారు. వారికి ధన్యవాదములు.

ఈసారి మనకు long weekend Queens Birthday వచ్చింది కదా! వాహిని మీకు చదవడానికి వీలుగా local events గురించి కూడా సమాచారాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నాము. మీ విలువైన సమయాన్ని వాహిని మాసపత్రిక చదవడానికి కూడా కేటాయిస్తూ మీ రచనలు, feedbacks అందచేయండి. ప్రతి నెల వాహిని పత్రిక 2000 మందికి e-mail ద్వారా చేరుతోంది. వాహిని సంచిక లో ప్రకటనలు ఇస్తున్న ప్రకటనదారులకు కృతజ్ఞతలు. వాహిని మీ ముందుకు రావడానికి తమ రచనలు అందచేస్తూ విలువైన సమయాన్ని కేటాయిస్తున్న రచయితలందరికీ ధన్యవాదములు.

వాహిని web ద్వారా మీకు అందటానికి సహకరిస్తున్న వెబ్ మాస్టర్ శ్రీమతి అపర్ణ సుసర్లగారికి కృతజ్ఞతలు.

వాహిని మాసపత్రిక ప్రతి నెల విలువైన సమాచార, విజ్ఞాన, వినోద, ఆధ్యాత్మిక విషయ విపంచి గా మిమ్మల్ని అందరినీ చదవటంలో నిమగ్నులని చేయటానికి ఈ ప్రయత్నం, మరి వాహిని లో ప్రతి అంశం తప్పకుండా చదవండి. చదివించండి. మీ అందరిపై అనుకూల, ఆనంద, ఆలోచనా తరంగాలు ప్రసరించాలని కోరుకుంటూ ప్రస్తుతానికి మీనుంచి సెలవు తీసుకుంటున్నాను.

ఇట్లు

మీ శ్రేయోభిలాషి,

విజయమాధవి - 0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: గోపాల్ గట్టిగంటి
0433 333 585


సెక్రెటరీ: సతీష్ వరదరాజుల
0408 469 758


ట్రెసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666



కమిటీ మెంబర్: మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: కేశవ ప్రతి
0433 176 082


## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమఱ్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నెలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్



శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Respected STA members,

Welcome to the May edition of the Secretary's Report.

Greetings, the month of May is very busy for our Telugu Community in Sydney with lot of gatherings, Prayers, Poojas, celebrations and etc. For our STA EC team, after a huge successful event in April, it may seem to be a relaxing month but the team is working hard in negotiating with our regular annual sponsors to continue with us and looking for new annual sponsors as well as reconciling accounts for annual auditing. Our 25th year celebrations are captured in memorable quality pictures and videos; these will be uploaded into our web site and shared via our STA mediums. If any one wants a copy photos or videos, please download them or contact any EC team member for any particular copy. We are receiving a few enquiries about 25th year printed copy of souvenir. If any life members and sponsors did not receive one, please contact us, as we have few copies. We will give them away on first come first serve basis.

STA EC is planning to meet with all sub-committees in coming weeks and work together to deliver services to our life members and community. I am happy to share with you all that our STA life member and current STA Treasurer Sreeni Pillamarri has been elected as United Indian Association (UIA) President. On behalf STA EC and life members I congratulate Sreeni to have a successful tenure in UIA.

**Sydney Telugu Seniors Event**

STA's sub-committee, Sydney Telugu Seniors led by Dr Ravi Seethamraju garu, have organised Telugu Seniors Forum on 19th May 2018 at North Rocks Senior Citizens Centre, Carlingford. There are about 70+ seniors attended this event. The event started at around 4:30pm by lighting a lamp and by singing 'Vandematharam'. All then paid respects to one of the seniors, Smt Vimala Devi Veramachineni, who had recently passed away. The event was very informative, entertainment and very successful. The event concluded at around 8:30pm. For full details of this event from start to end, please read an article contributed by Dr Ravi Seethamraju garu in this month's Vahini. On behalf of EC, I congratulate Dr Ravi Seethamraju garu and Telugu Seniors Team for another successful event.

**Upcoming Events**

**Broadcasters Picnic Day**

Date: 24/06/2018, Time and Venue: TBA

.

**Welcome to New Life Members May 2018**

| TITLE | FIRST_NAME | *LAST_NAME* |
|---|---|---|
| Mr | Varaprasad | Pola |
| Mrs | Nirmala | Remala |

Best Regards,

Sateesh Babu Varada Raju

Secretary, Sydney Telugu Association Inc.

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన**

**మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

**An event organised by Sydney Telugu Seniors (STS), Telugu Association on 19 May 2018:**

**A Report by Dr. Ravi Seetamraju.**

On 19 May 2018, Sydney Telugu Seniors group of the Telugu Association had organised a senior citizens forum led by its coordinator Dr Ravi Seethamraju. Attended by about 70 of our members, this event was conducted at North Rocks Senior Citizens Centre, Carlingford. By lighting a lamp and by singing 'Vandematharam,' proceedings began sharp at 5 PM. The gathering then paid respects to one of the seniors, Smt Vimala Devi Veramachineni, who had recently passed away. Then the proceedings started with prayers by two senior citizens.

Welcoming members, Dr Ravi Seethamraju, the coordinator and public officer of STA, explained the objective as a review of the activities so far and planning for future. He urged members of all age groups to strongly support the initiatives organised for seniors by actively participating in the events as well as helping as volunteers. He asked members not to consider these events just for 'retired' people. He said, according to experts, true planning for life as a 'senior citizen' should seriously start a decade or two earlier. Though there are just a handful of 'real' seniors (>65 years) that fit Governmental definition of senior citizens in our STA membership now, he said, this group would inevitably grow in time and could potentially become a voice representing Telugu seniors in NSW for years to come. He said, he and STA EC therefore are inviting many 'younger' members to participate in the events and help us do better.

Dr Ravi Seethamraju subsequently gave a brief review of the events organised by the group in the past two years since its inception in April 2016 and welcomed suggestions and feedback. He said, a seminar in June 2016 on 'succession planning, estate planning, Will and Power attorney' by Mr. Philip Buffa, an eminent practising lawyer was attended by about 40 members. This event with one hour Q&A at the end proved to be an interactive and insightful event for members, he said. Many members have obtained individual advice with regard to the estate planning and general Will after the session and appreciated the opportunity provided by the Sydney Telugu Seniors group, Dr Ravi Seethamraju reported. In October 2016, another informative seminar on 'age pensions and choices' by Ms Lynda Myring from Department of Human Services, was organised where she presented the options and opportunities available to Telugu Seniors to avail of the federal government benefits including the transport concessions and matters relevant to the self-funded retirees. About 35 members attended that event, Dr Ravi reported. In October 2017, an event on 'Dementia and Nutrition' was organised. Ms. Paddaye Parnell from Alzheimer's Australia presented an interactive and entertaining seminar on Dementia and explained changes in memory and thinking with age, some myths, misgivings and facts about Dementia and demonstrated simple tips that could help maximise brain health. Dr Ravi Seethamraju reported that a long Q & A

session followed her entertaining and informative presentation wherein about 40 members participated and sought clarifications and advice. In addition to this, Dr Murthy Chennapragada, a life member of our Association shared his expert insights on the nutrition and health and explained the health pyramid and tips for managing health.



Dr Ravi Seethamraju reminded members about the discussions the members had on the need for aged-care facility/retiring homes for Telugu seniors in the inaugural event in April 2016 and given an update. Based on the information gathered so far on the issue and his discussions with groups such as Tamil Senior Citizens Association, and in view of the recent negative press coverage highlighting the treatment of senior citizens in some retiring homes in NSW, Dr Ravi Seethamraju has explained the potential challenges for the Sydney Telugu Seniors group and STA to take this forward. Ravi reported that the Tamil Senior Citizens Association, established 25 years ago with around 15 members now has over 800 members in their association. He said, it now has 20 units in two suburbs for the occupancy of deserving seniors. These retiring homes, he said were obtained and managed through a separate entity – called Tamil Senior Citizens' Housing Cooperative Ltd exclusively established for this purpose. Even though the number of senior citizens in our membership is very low (handful) at present and therefore there is no critical mass for any constructive action immediately, Dr Ravi Seethamraju has pointed out the strategic need to continue our discussions and exploratory activities further. Ravi said we could discuss and explore various models of retiring homes already in place in NSW and has promised to continue his discussions with the Tamil Seniors Association to understand the options and challenges better and report back to the members in the next event.

During the planning and review sessions, several members appreciated the value and benefits of the events organised earlier to them individually and to the Telugu community in NSW in general and thanked

the Sydney Telugu Seniors group and STA. Heartily welcoming more of such events, they have suggested the following events:

- Seminars on medical/health related topics
- A presentation/seminar on the 'Expenses budget' for senior citizens (into the future)
- Poetry sessions to recite/discuss/review poems by great Telugu poets
- Five Minute talks on any interesting topic and focused discussions
- Expert seminars on legal matters relevant to seniors
- Seminars on Superannuation (both self-funded and others) by experts
- An event starting with some memory games
- Intergenerational activities where youth participate, present and entertain seniors and exchange views, story-telling events and 'life skills' teaching days
- Theme based activities that relate to Telugu culture, literature and arts (including movies, songs and other aspects unique to Telugu culture.
- Talks by visiting Telugu scholars/poets on Telugu literature

These serious review and planning discussions were interspersed with entertainment provided by local talent. Their light music in between various segments of the evening had kept the event alive, entertaining and energetic. At 7.00 PM as planned, a light dinner was served by the Committee.

During the event, on behalf of the Sydney Telugu Seniors, Dr Ravi Seethamraju facilitated current executive committee members for their successful organization of our STA's 25$^{th}$ silver jubilee Ugadi celebrations in April 2018 with a record attendance of around 2000 people. STA Executive Committee members present include Mr. Srinivas Kuchi, President; Mr. Sateesh Varadaraju, Secretary; Mr. Gopal Gatiganti, Vice President; Mr. Murthy Voleti, Member and Mr. Ramesh Manne, Member. Dr Ravi Seethamraju thanked the executive committee for their continued support to the Sydney Telugu Seniors group in organising various events. Mr. Srinivas Kuchi, on behalf of the STA EC, congratulated Dr Ravi Seethamraju and other committee members for organising such events useful to seniors and promised continued support. Further, he has requested all the members to actively participate and present in the forthcoming Annual General Meeting of the Association in September 2018 and urged the members to make the association stronger. Further, Mr. Srinivas Kuchi has given the contact details of two experts on superannuation and legal wills who could assist members and provide them one-to-one advice. Their contact details will be shared with the seniors on request.

Dr Ravi Seethamraju thanked the committee members and volunteers who have helped in the preparation of delicious dinner for all the members; for providing entertainment with light music and classical/folk dances, for setting up the sound system and tables and chairs and for all the physical arrangements in the Hall. At 8.15 PM as scheduled, Dr Ravi Seethamraju concluded the evening promising to continue

organising such events and urged members of all age groups to strongly support the initiatives by actively participating in the events as well as helping as volunteers.

For further details on the forthcoming events and activities and to offer feedback and/or suggestions, please contact Dr Ravi Seethamraju, Coordinator – Sydney Telugu Seniors (STS), Telugu Association (publicofficer.sydneytelugu@gmail.com).

❖❖❖❖❖

## విజ్ఞప్తి

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# పాఠకుల స్పందన

## స్ట్రాత్ ఫీల్డ్ సౌత్ తెలుగు బడి


సత్య వేదాంతం

**మాతృదినోత్సవము - 13 May 2018**

ప్రతి సంవత్సరము లాగానే ఈ సారి కూడా స్ట్రాత్ ఫీల్డ్ సౌత్ తెలుగు బడి లో మాతృదినోత్సవము జరిగింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు శ్రద్ధగా, ఉత్సాహంగా ఈ పండుగ లో పాల్గొన్నారు.




వాహిని పత్రిక మే నెల 2018 సంచిక లో వచ్చిన 'అమ్మ భాష గొప్పదనం' ( పేజి 22) సందేశాన్ని విద్యార్థులు చక్కగా చదివారు. చక్కటి తెలుగులో మాతృదినోత్సవ శుభాకాంక్షల సందేశాన్ని వ్రాసి, వారి తల్లిదండ్రులతో పంచుకున్నరు.



ముఖ్యంగా మన తెలుగు అక్షరం "అ" అమ్మ యొక్క చిత్రం లా ఉండటాన్ని గ్రహించి వాళ్ళు చాలా సార్లు అలా వ్రాయటానికి ప్రయత్నించారు.

తల్లి బిడ్డను హత్తుకున్న భావాన్ని "అ" అక్షరం లో గుర్తించి చక్కటి సందేశాన్ని అందించిన రచయిత్రి శ్రీమతి విజయ గొల్లపూడి గారికి మరియు వాహిని బృందానికి ధన్యవాదాలు.

❖❖❖❖❖

వాహిని సంపాదకులకు,

అభివాదం. వాహిని మే నెల సంచిక ఆసాంతం చదివాను. హరివిల్లు లోని ఏడు రంగులను అందంగా తీర్చి దిద్దిన వర్ణచిత్రమే వాహిని. షడ్రుచులన్నిటినీ సమపాళ్ళలో రంగరించి వండిన అద్భుతమైన వంటకమే వాహిని. నవరసాలను హృదయంగమంగా చిలికినదే వాహిని. సంపాదకుల కఠోరపరిశ్రమ ప్రతి పేజి లోను స్ఫుటంగా కనిపిస్తోంది. భక్తి కావాలా? వాహిని చదవండి. కవులు కాదల్చుకున్నారా? వాహిని చదవండి. జ్యోతిష్యం లో వైద్యం గురించి కూడా వివరించబడిందా ? వాహిని చదివి తెలుసుకోండి. నగ్నసత్యం అంటే ఏమిటో తెలుసుకోవాలని ఉందా? ప్రఖ్యాతరచయిత్రి శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారు చెప్పారు. వాహినిలో చదవండి. గుండెలను కదిలించేవి గాని, కితకితలు పెట్టేవి గాని కథలు చదవాలంటే వాహిని లోని పేజీలు తిరగెయ్యండి. మీ అభిరుచి ఏదైనా కానివ్వండి, వాహిని తదనుగుణంగా రూపొందించ బడింది.

I greatly appreciate the efforts put in by the editor Smt.Vijaya Gollapudi in bringing this issue in a totally attractive, alluring and enticing fashion. May God bless her,

Yours truly,
Peyyeti Ranga Rao,
(Writer, Poet, Director, Actor, Musician)

❖❖❖❖❖

వాహిని సంచికలో శీర్షికలు అన్నీ చాల బాగున్నాయి. కొత్త విషయాలు మరియు ముఖ్యమైనవి కనుమరుగవుతున్న అంశాలు వాహిని ద్వారా చదవడానికి ఆస్ట్రేలియా దేశంలో అవకాశం కలుగుతోంది.

వాహిని సంపాదకుల కృషికి ధన్యవాదాలు.

ముఖ్యంగా మే నెల శీర్షికలో:

- అమ్మ భాషలో గొప్పతనం చాల బాగా అనిపించింది. రోజు ఎన్నో చిత్రాలు చూస్తాము, కానీ చూసిన చిత్రాలను గుర్తుపెట్టుకొని తెలుగు భాషకి అన్వయించడం హృదయానికి హత్తుకుంది. రచయిత్రి గొప్ప సృజనాత్మక దృష్టి మెచ్చుకోతగ్గది.
- కట్టు బొట్టు కనుమరుగు అవుతున్న నేటి నేపధ్యంలో, బొట్టు ప్రాముఖ్యత, యోగ విశిష్టత మరియు శుభప్రదమైన అంశం చాల బాగా వివరించారు.
- అలాగే మిగితావారికి కూడా వారి విషయం పరిజ్ఞానానికి రచనలకి ధన్యవాదములు.

**రాజేష్ యనమండ్ర, సిడ్నీ ఆస్ట్రేలియా**

❖❖❖❖❖

వాహిని పత్రిక చాలా బాగుంది.

'అమ్మ కళ్ళు' అనే కథ "మాతృదేవోభవ" అని నిరూపించింది.

'బొట్టు ప్రాముఖ్యత' మన హిందూ సంప్రదాయ గొప్పదనాన్ని వివరించింది.

'అబద్ధాల ప్రపంచం' మన చుట్టూ ఉన్న నిజాల్ని ఎత్తి చూపింది.

'మన భాషని మరవొద్దు' ప్రతి తెలుగు వ్యక్తి ఆచరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది.

'సర్దుబాటు లోనే సామరస్య జీవనం' లో చెప్పిన విషయాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

ఆంధ్రుల అభిమాన నటుడు ఎన్.టీ.ఆర్ గురించి ఇచ్చిన విశేషాలు ఆసక్తికరంగా ఉన్నాయి.

Pranavi's Nature's Valley painting is awesome 👌

**జయభద్ర చావలి, హైద్రాబాద్**

❖❖❖❖❖

వాహిని పత్రిక చాలా అందంగా తీర్చి దిద్దుతున్నారు. ఎంతో శ్రమ పెడితే గానీ పత్రిక ఇంత బాగా రాదు.

మీ కృషి అభినందనీయం. గొల్లపూడి విజయగారికి అభినందనలు.

**యర్రంశెట్టి సాయి, హైద్రాబాద్**

❖❖❖❖❖

వాహిని పత్రిక చాలా బావుంది. పత్రిక సంచికని చాలా చక్కగా కూర్చారు. వైవిధ్యమైన అంశాలపై ఆర్టికల్స్ ని సేకరించి ఎంతో ఆసక్తికరంగా తయారుచేశారు.అందుకు అభినందనలు. నా ఆర్టికిల్ ప్రచురించినందుకు ధన్యవాదాలు. యర్రంశెట్టీ శాయిగారి పేరు పక్కనే నా పేరు చూసుకుని కాస్త మురిసిపోయాను.

**డా. మూర్తి చెన్నప్రగడ, సిడ్నీ**

❖❖❖❖❖

విజయ గొల్లపూడి గారికి, వాహిని పత్రిక చాలా బాగుంది. ముఖ్యంగా ఛందస్సు, వ్యాకరణం చాలా బాగా వివరించారు. పెద్దవారికి కూడా చాలా విషయాలు తెలియవు. అటువంటివి వాహిని ద్వారా తెలుసుకుంటున్నాము. I am very much impressed. You have done a great job. I appreciate your interest and hard work.

**శ్రీధర్ కొండా, నర్సాపూర్**

❖❖❖❖❖

## వాహిని విజేతలు

వాహిని మాసపత్రికకు స్పందన తెలిపి బహుమతి గెలుచుకున్నవారు.


శ్రీ సత్య వేదాల మరియు శ్రీమతి జయభద్ర చావలి

విజేతలకు అభినందనలు. విజేతలకు E-Book బహుమతిగా ఇవ్వబడుతుంది.

గమనిక: వచ్చే నెల మా వాహిని పత్రికకు తమ రచనలు అందించినవారిలో ఇరువురికి E-Book బహుమతి ఇవ్వబడుతుంది.

# సాయితో సాయి బా.ని.స. అనుభవాలు – 2

అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్



1991 లో నేను మా అమ్మాయికి వివాహానికి మంచి సంబంధ కోసం ప్రయత్నిస్తున్నాను కాని కుదరలేదు. ఎన్నోచోట్లకు తిరిగి, పెళ్ళికొడుకుల తల్లితండ్రులని అమ్మాయిని చూడమని మా యింటికి ఆహ్వానించాను. యెన్నో విధాలుగా అభ్యర్థించినప్పటికీ మా అమ్మాయిని చూడటానికి యెవరూ రాలేదు. 01.01.1992 న నూతన సంవత్సరమునాడు మా అమ్మాయి వివాహం గురించి శ్రీ షిరిడీ సాయిబాబావారిని సందేశం ఇమ్మని అడిగాను. కళ్ళు మూసుకుని శ్రీ పత్తి నారాయణరావుగారు రాసిన సచ్చరిత్రలోని ఒక పేజీ తెరిచాను. ఆశ్చర్యకరంగా అది 47 వ అధ్యాయం 387 పేజీ, అందులో ఇలా ఉంది "దీని గురించి చింత పెట్టుకోవద్దని నేనతనికి చెప్పాను, వరుడే ఆమెను వెతుక్కుంటు వస్తాడు". 1992 లో మా అమ్మాయి వివాహమవుతుందని సూచిస్తోందని తెలిసి నేను చాలా సంబర పడ్డాను. 1992 జనవరిలో నా స్నేహితుడు శ్రీ శ్రీరామ చంద్ర మూర్తి మా అమ్మాయి వివరాలు, జాతకం అడిగారు. వాటిని సామాజిక సేవకుడు వివాహ సంబధాలను కుదిర్చే తన స్నేహితుడు శ్రీ సోమయాజులుగారికి ఇస్తానని చెప్పినారు. నిజానికి సోమయాజులుగారితో నా కంతగా పరిచయం లేదు.

17.02.1992 న నేను ఉదయం 9 గంటలకి ఆఫీసుకు వెళ్ళేటప్పటికి నా బల్ల మీద ఫోన్ మ్రోగసాగింది. నేను రిసీవరు తీసి అవతలినుండి యెవరు మాట్లాడుతున్నారని అడిగాను. “తను పెళ్ళికొడుకుననీ మీ అమ్మాయిని చూడటానికి విశాఖపట్నం నుంచి వచ్చానని “సమాధానం చెప్పినాడు. నేను సందిగ్ధంలో పడి బాబాని ప్రార్థించాను. శ్రీ సాయిబాబాగారు ముందుకు వెళ్ళమని నాకు వెంటనే సలహా ఇచ్చారు. నేను వరుడుని అతని తల్లితండ్రులని మాయింటికి మధ్యాహ్నం 2.30 కు ఆహ్వానించి మా అమ్మాయిని పరిచయం చేశాను. వారు మా అమ్మాయితో సుమారు గంట సేపు మాట్లాడిన తరువాత విశాఖపట్నం వెళ్ళిపోయారు. 19.02.1992 న పెళ్ళికొడుకు తండ్రి నుంచి, తమకి అమ్మాయి నచ్చిందని నిశ్చయ

తాంబూలాలు పుచ్చుకునేందుకు నన్ను, నా భార్యని రమ్మని టెలిగ్రాం ఇచ్చారు. మా అమ్మాయి అంగీకారం తీసుకుని 20.02.1992 న విశాఖపట్నం చేరుకున్నాము. సంబంధం ఖాయం చేసుకున్నాము. శ్రీ సాయి మా అమ్మాయికి మంచి వరుడిని ఇచ్చారని సంతోషించాను. వివాహం హైదరాబాదులో 10.05.1992 న ఉదయం 6.58 కి నిర్ణయమైంది. ఈ పెళ్ళి పనులన్ని సజావుగా సాగేలా సహాయం చేయమని, వివాహం బాగా జరిపించమనీ బాబాని ప్రార్థించాను. 22.03.1992 న మధ్యాహ్నం నిద్ర పోతున్నప్పుడు శ్రీ సాయిబాబా మా తండ్రిగారి రూపంలో (కీ.శే .ఆర్.వీ.రావు) దర్శనమిచ్చి మా అమ్మాయి వివాహానికి సహాయం చేస్తాననీ వివాహానికి కూడా వస్తానని మాటిచ్చారు. చనిపోయిన మనిషి (మాతండ్రిగారు) వివాహానికి వచ్చి ఏ విధంగా సహాయం చేయగలరు అని నేను ఆశ్చర్యపోయాను.

శ్రీ సాయి సచ్చరిత్రలో 40 అధ్యాయం 342 పేజీలొ శ్రీ సాయిబాబా ఇలా చెపుతారు "నన్నే గుర్తుంచుకొనువారిని నేను మరువను. నాకు బండిగాని, టాంగా గాని, రైలుగాని విమానము గాని అవసరము లేదు. నన్ను ప్రేమతో పిలుచువారి యొద్దకు నేను పరుగెత్తిపోయి ప్రత్యక్షమయ్యెదను." శ్రీ సాయిబాబా మా తండ్రిగారి రూపంలోమా అమ్మాయిపెళ్ళికి. రాలేరనింపించింది. శ్రీ సాయి సచ్చరిత్ర 28 అధ్యాయం 240 పేజీలో శ్రీ సాయిబాబా అన్న మాటలు "నాకు ఏ రూపమూ ,ఆకారము అక్కరలేదు - నేను అంతటా ఉంటాను" సాయి సచ్చరిత్రలో 40వ అధ్యాయం 342 పేజీలో శ్రీ సాయి ఇలా అంటారు "నా మాటలు నిలబెట్టుకోవడానికి ప్రాణములనైన విడిచెదను. నా మాటలు నేనెప్పుడూ పొల్లు చేయను."

సాయిబాబాకి నేను పూర్తిగా సర్వశ్య శరణాగతి చేసి పెళ్ళి పనులు ప్రారంభించాను. 1992 మార్చ్ నెలలో శుభలేఖలు అచ్చువేయించి శ్రీ సాయి సూచించిన ప్రకారం మొదటి శుభలేఖ రాజస్థాన్ రణథంబార్ గణపతి మందిరానికి పోస్ట్ చెశాను. రెండవది తిరుపతి వేంకటేశ్వరస్వామికి, మూడవది షిరిడీలోని శ్రీ సాయిబాబా వారికి పంపించాను. తరువాత అయిదు శుభలేఖలు విదేశాలకు పంపి, కనీసం ఒక్క కుటుంబమైనా విదేశాన్నించి పెళ్ళికి వచ్చేలా చూడమని బాబాని ప్రార్థించాను. అమెరికానించి నా శ్రేయోభిలాషులు శ్రీమతి & శ్రీ వీ. సూర్యారావుగారు 09.05.1992 న మా అమ్మాయివివాహానికి హైదరాబాదు వచ్చినపుడు నేను ఆశ్చర్యపోయాను.

09.05.1992 న వివాహ మహోత్సవానికి సహాయం చేయమని అంతా బాగా జరిగేలా చూడమని బాబాని ప్రార్థించాను. ఆఖరికి 10.05.1992 పెళ్ళిరోజు వచ్చింది. ముహూర్తం ఉదయం 6 గంటల 58 నిమిషాలకు అవడంవల్ల ఉదయం నేను చాలా హడావిడిగా ఉన్నాను. శ్రీ సాయి సచ్చరిత్త్ర పారాయణకి కనీసం అయిదు నిమిషాలు కూడా కేటాయించలేకపోయాను. ప్రతీరోజు సచ్చరిత్ర పారాయణకి నేను సమయం కేటాయించగలను అనే అహంకారం ఉండేది. ఆరోజు సచ్చరిత్ర ముట్టుకోలేనంతగా సాయి నన్ను బాగా పని వత్తిడిలో ఉండేలా చేసి నా అహంకారాన్ని తొలగించారు. పెళ్ళిలో నేను పూర్తిగా సాయిని మరచిపోయి నా స్నేహితులతోనూ, పెళ్ళికొడుకు బంధువులతోనూ మాట్లాడుతున్నాను. అప్పుడు ఉదయం 11.45 అయింది. పెళ్ళికొడుకు పురోహితుడు ఒక బ్రాహ్మడితో కూడా నా వద్దకు వచ్చి ఆ బ్రాహ్మడికి కొంత దక్షిణ యిమ్మని అడిగాడు. ఆ బ్రాహ్మడు అతని బంధువేమో అనుకుని రూ.21/- దక్షిణ ఇచ్చాను. అప్పుడు ఆబ్రాహ్మడు భోజనం పెట్టమన్నాడు. అపుడా పురోహితుడు అతనిని భోజన శాలలోకి పంపించి మిగతా అతిథులందరితోపాటు భోజనం చేయమని చెప్పాడు.. అతిథులతోను, బంధువులతోను మాట్లాడటానికి నేను భోజన శాలలోకి వెళ్ళినప్పుడు, నేను దక్షిణ ఇచ్చిన బ్రాహ్మడు నా వైపు చూసి నవ్వుతున్నాడు. అతను నన్నింకా డబ్బు అడుగుతాడేమోనని అనిపించి అక్కడినుండి వెళ్ళిపోయాను. పెళ్ళికొడుకు తరఫువారందరికీ అవసరమయిన పనులు

చూడటంలో పుర్తిగా మునిగిపోయాను. సాయంత్రం 4.30 కి మగ పెళ్ళివారు పెళ్ళికుమార్తెను తీసుకుని విశాఖపట్నం బయలుదేరారు. సాయంత్రం 6.30 కి కూడా భోజనం చేయలేకపోయాను. కొంతమంది బంధువులతో భేదాభిప్రాయాలు రావడంవల్ల కొంచం కలతగా ఉన్నాను. ఆ భేదాభిప్రాయాల వల్ల రాత్రికూడా భోజనం చేయలేకపోయాను. ఉదయం ముహూర్తం అయిన తరువాత వివాహానికి అమెరికానించి వచ్చిన నా శ్రేయోభిలాషి శ్రీ వీ. సూర్యారావు గారు నాకు పలహారం ఇచ్చి " ఈ రోజు పని వత్తిడివల్ల నీకు భోజనం చేయడానికి కూడా సమయం దొరకదు ఈ పలహారం తీసుకో" అని చెప్పారు. పలహారం చెయ్యకపోతే ఆరోజు నాకు ఉపవాసం అయిఉండేది. శ్రీ సాయి ఉపవాసానికి వ్యతిరేకి ఆయన తన భక్తులనెప్పుడూ ఉపవాసం ఉండనిచ్చేవారు కాదు.( అధ్యాయం 32 పేజీ 274.) రాత్రి నేను నిద్రకుపక్రమించేముందు వివాహం చక్కగా జరిపించినందుకు శ్రీ సాయిని ప్రార్థించి కృతజ్ఞతలు తెలుపుకున్నాను. శ్రీ సాయిబాబా వివాహానికి రాకుండా మాట తప్పారనిభావించాను.

22.03.1992 శ్రీ సాయి వివాహానికి వస్తానని మాటిచ్చారు. ఒకవేళ శ్రీ సాయిబాబా వివాహానికి వచ్చి ఉంటే ఏ రూపంలో వచ్చారు? నాకది ఒక ప్రశ్నఅయింది. నా సందేహాన్ని తీర్చమని శ్రీ సాయిని అడిగాను. శ్రీ సాయిబాబా నా కలలో బ్రాహ్మణుడి రూపంలో దర్శనమిచ్చి (నానుంచి 21/- రూపాయలు దక్షిణగా తీసుకున్న బ్రాహ్మణుడిగా) నవ్వుతున్నారు. నేను మంచం మీదనించి లేచి సాయి పటం ముందు నిలబడి మాట తప్పకుండా మా అమ్మాయి వివాహానికి విచ్చేసిన సాయిని గుర్తించ లేకపోయినందుకు నన్ను నేను నిందించుకున్నాను. మరునాడు నా అనుమానం సరిచూసుకోవడానికి, మగపెళ్ళివారి పురోహితుడిని నానుంచి 21/- దక్షిణ తీసుకున్న బ్రాహ్మణుడిని గురించి అడిగాను. ఆయన, ఆ బ్రాహ్మణుడు పెండ్లికి వచ్చిన అపరిచితుడని చెప్పారు. మరి ఆ అపరిచితుడు సాయి తప్ప మరెవరూ కాదనిపించింది.

సర్వం శ్రీ సాయినాథార్పణమస్తు

❖❖❖❖❖

ఏ దేశమేగినా ఎందు కాలిడిన
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము.

ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగబలమో
జనియించినాడ వీ స్వర్గఖండమున
ఏమంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోచె యీతల్లి కనక గర్భమున.

❖❖❖❖❖





ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మా గురువిష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# మెడికల్ ఆస్ట్రాలజి (వైద్య జ్యోతిష్యం)

(గత సంచిక తరువాయి)

క్రిందటి సంచికలో వృషభం/మిథునం/కర్కాటకం వారికి జీవితంలో వచ్చు వ్యాధులను మరియు రవి, చంద్ర, కుజ, బుధ గ్రహములు ఇచ్చు వ్యాధులు ఇంకను రవి, చంద్ర, కుజ, గ్రహములకు శాంతి విధానం వ్రాసాను. ఈ సంచికలో సింహరాశి/ సింహ లగ్నం, కన్యారాశి / కన్యా లగ్నం, తులారాశి / తులా లగ్నం వారికి జీవితంలో వచ్చు వ్యాధులు, గురు, శుక్ర, శని గ్రహములు ఇచ్చు వ్యాధులు మరియు బుధ, గురు, శుక్ర గ్రహములకు శాంతి విధానం తెలుపుచున్నాను.

శాంతి విధానము అనగా గతజన్మలో చేసిన పాపములకు ఈజన్మలో పరిహారము (Penalty) చెల్లించుకొనుట.

**ఉదా :** ఈ జన్మలో చేసిన దోషములు అనగా ఒకవ్యక్తి Driving License లేకుండా కారును నడుపుతున్నప్పుడు RTO అధికారులు Fine వేయుట. ఆ Fine ను చలానా రూపంలో గాని Court లో గాని చెల్లించమని చెప్పుట. (Cash రూపేణ) కాని గతజన్మలో చేసిన వాటికి Penlaty రూపంలో చెల్లించుటకు చలానా రూపేణా గాని or Court లో fine కట్టుట కుదరదు. అందువల్ల గోమాతసేవ, బీదలకు అన్నదానం, జపం, హోమం రూపేణ చెల్లించు Penalty (పరిహారం) ను శాంతి విధానం అందురు. ఇది 100% భక్తి శ్రద్ధలతో చేయవలెను. జాతక చక్రంలో ఏ గ్రహమైతే లగ్నాత్ or చంద్రాత్ 6, 8, 12 స్థానములలో స్థితి పొందిన గ్రహమునకు తప్పనిసరిగా శాంతి చేసుకోవలెను.

**5. సింహలగ్నం / సింహరాశి (మేషాత్ 5వ భావం - అధిపతి రవి)**

**ఈ సింహరాశి / సింహ లగ్నంతో జన్మించిన వారికి సాధారణంగా వచ్చు వ్యాధులు:-**

ఉష్ణ జ్వరములు, గుండెజబ్బులు, గుండె వేగముగా కొట్టుకొనుట, కంటి రోగములు, చర్మవ్యాధులు, అపస్మారము, కళ్ళు తిరుగుట, నడుంనొప్పి, ఉదర రోగములు, తలనొప్పి, వెన్నెముక సంబంధ వ్యాధి, శరీరంలో శక్తిహీనత, అగ్నిప్రమాదములు, వడదెబ్బ, శుక్లముల వ్యాధులు, ఎముకలు బలహీనం అవుట, దీర్ఘకాలిక వ్యాధులు etc.,

**సింహరాశి :** అగ్నితత్వం వేడి, మంట, పొక్కులు, కురుపులు, పోటు, వేదనలను సూచిస్తాయి.

**స్థిరరాశి :** గుండె, గొంతు, జననేంద్రియాలకు సంబంధించిన వ్యాధుపలు, Fat Contents తగ్గించవలెను.

**6. కన్యాలగ్నం / కన్యారాశి : (మేషాత్ 6వ భావము)**

అధిపతి బుధుడు

<u>సాధారణముగా వీరికి వచ్చు వ్యాధులు</u> :-

విరేచనాలు, గ్యాస్ట్రబుల్, అజీర్ణము, ఇన్‌ఫెక్షన్, పెద్ద ప్రేగులు సంబంధించిన వ్యాధులు, కడుపులో పురుగులు, ఏలికపాములు, హెర్నియా, ఎపెండిసైటిస్, చర్మవ్యాధులు, సుఖవిరోచనము అవ్వకపోవటం దీర్ఘకాలిక వ్యాధులు, ప్రమాదములు etc.,

**కన్యారాశి :** భూతత్వరాశి, చర్మరోగాలు, ఉదర రోగాలు కీళ్ళనొప్పులు, ఎముకల సంబంధమైనవి, Fat Contents తగ్గించవలెను.

**7. తులా లగ్నం : (మేషాత్ 7వ రాశి - అధిపతి - శుక్రుడు)**

**సాధారణంగా వీరికి వచ్చు వ్యాధులు :** మధుమేహ (షుగర్ వ్యాధి) మూత్రపిండబాధలు, గుదద్వార రోగాలు (Secret parts) నపుంసకత్వం. జలుబు, జ్వరములు గ్రంథులువాచుట(Ex : Tonsils) గజ్జి చిడుము, చర్మవ్యాధులు, అందవిహీనం, సరిగా మూత్రము రాకపోవుట, హెర్నియా, చూపుకోల్పోవుట, నడుమునొప్పి, రక్తదోషము.

**తులా లగ్నం :** వాయుతత్వ లగ్నం, శ్వాసవ్యాధులు, అంటురోగాలు, నరాలబలహీనత.

**చరరాశి :** తల, కడుపు, మూత్రపిండాలు, తదితర అవయవములకు సంబంధించిన (functional సంబంధించిన)

## <u>గ్రహములు - ఇచ్చు వ్యాధులు</u>

ఏ గ్రహమైనను జన్మజాతకములో లగ్నాత్‌కాని, చంద్రాత్ కాని, 6, 8, 12 అధిపతులు, ఈ స్థానములలోవున్న గ్రహములు, ఈ స్థానములను చూచుగ్రహములు, ఈ 6, 8, 12 అధిపతులతో కలిసిన గ్రహములు వారి దశా-భుక్తులతో ఫలితములు అనుభవములోనికి వచ్చును. ఆయా గ్రహములకు శాంతి చేసుకోవలెను, 5 / 10 మందికి బీదలకు అన్నదానం Compulsory నెలకు 1 సారి.

**5. గురుడు :** షుగర్‌వ్యాది, కాలేయ సంబంధ వ్యాధులు, మూత్రకోశంలో రాళ్ళు, క్యాన్సర్, రక్తము చెడిపోవుట, దంత, చెవి రోగములు, లివర్ వ్యాధి, శ్లేష్మం గుండెదడ తొడలు, పిరుదుల సంబంధ వ్యాధులు మూర్ఛ, థైరాయిడ్, ముక్కు (ENT Problems) కండరాల ఉబ్బు.

**6. శుక్రుడు :** వాత, శ్లేష్మరోగములు, రక్తహీనత, సుఖవ్యాధులు, టాన్సిల్స్ వాచుట, గొంతు మెడ సంబంధ, చర్మవ్యాధులు, జననేంద్రియ రుగ్మతులు, మూత్ర పిండముల వ్యాధులు, వీర్యము పలుచబడుట. పురుషత్వ లోపము, అతిమూత్రవ్యాధి, గ్యాస్ట్రబుల్, హెర్నియా, రక్తప్రసరణలోపం శరీర అవయవములలోపం, గర్భాశయరోగములు, వీర్యము పలుచబడుట, ప్రత్యేకించి స్త్రీకి సంబంధించిన సెక్స్ రుగ్మతలు షుగర్‌వ్యాధి, కంటిరోగములు, మద్యపానం, గనేరియా, సిఫిలిస్ సంబంధించిన రోగములు, ఫిట్స్ (మూర్ఛ సంబంధ వ్యాధులు) etc.,

**7. శని : శనిగ్రహము ఇచ్చు వ్యాధులు :**

**శనిగ్రహం ఇచ్చు వ్యాధులు :** శ్లేష్మరోగములు, పక్షవాతము, దీర్ఘరోగములు, గర్భశూల, ఎముకలు విరుగుట క్షయ, నరాల బలహీనత, కీళ్ళవాపులు (Joint pains) అగ్నిమాంద్యము, దంతరోగములు, చెవిపోటు, చర్మవ్యాధులు, ఎత్తునుండి క్రిందకుపడుట, వాతరోగము నపుంసకత్వము, మతిభ్రమణము, మలబద్ధకము, పంటి సంబంధ వ్యాధులు, మొ॥

**4. బుధుడు – శాంతి విధానం** :

జన్మ జాతకచక్రంలో బుధగ్రహం బలహీనమై, దోషప్రదముగావున్న ఈ క్రింది శాంతి విధానము 100% భక్తి / శ్రద్ధలతో ఆచరించవలెను.

1. ప్రతి బుధవారము విష్ణు సహస్రనామ పారాయణం లేదా అష్టోత్తరపూజా యధావిధిగా చేయవలెను.
2. నెలకు రెండు బుధవారములు గోమాతకు తోటకూర తినిపించవలెను.
3. చెడు ఫలితములు అధికముగా వున్నప్పుడు బుధవారం రోజున 17000 బుధమంత్ర జపం, ఆరోజు ఉదయం బుధహోరలో మొదలు పెట్టవలెను. జపసంఖ్యలో 10% తర్పణం, తర్పణంలో 10% అన్నదానం (బీదలకు మాత్రమే) యధావిధిగా చేయవలెను.
4. బుధవారం రోజున గుడికి వెళ్ళి నవగ్రహమండపములో వున్న బుధగ్రహ పాదములవద్ద తెలుపు, నీలము పచ్చ ఏదో ఒకరకం పుష్పములను పెట్టి దీపారాధన చేసి బుధగ్రహస్తోత్రమును 17సార్లు (ప్రదక్షిణము చేయుచూ) చదువవలెను.
5. బుధవారం రోజున శ్రీసత్యన్నారాయణస్వామివారి వ్రతం బ్రాహ్మణులకు అన్నదానం కనీసం 5 / 10 మందికి చేయవలెను.
6. బుధవారం రోజున $1^1/_4$ కె.జి. పచ్చపెసలు నానబెట్టినవి + 400 గ్రా బెల్లం గోవుకు తినిపించవలెను.
7. బుధవారం రోజున $1^1/_4$ కే.జి. పచ్చపెసలు + దక్షిణతాంబూలంతో సంకల్పపూర్వకంగా బ్రాహ్మణునకు దానము ఈయవలెను.
8. **నిషేధం :** మాంసాహారం / మద్యంపనికిరాదు.
9. 5 / 10 మంది బీదలకు అన్నదానం నెలకు ఒకసారి Compulsory గా చేయవలెను.

**5. గురుగ్రహం :** జాతక చక్రములో గురుగ్రహం బలహీనమై దోషప్రదంగావున్న ఈక్రింది శాంతివిధానం 100%భక్తి /శ్రద్ధతో ఆచరించవలెను.

1. గురువారం రోజు ఉదయము గురుహోరలో గురుగ్రహమునకు 16000 మంత్రజపం. దానిలో 10% తర్పణం, తర్పణంలో 10% అన్నదానం యధావిధిగా చేయవలెను. అదే రోజు బ్రహ్మణునకు చిన్నశెనగలు $1^1/_4$ కె.జి. (బాగుచేసినవి) సంకల్పపూర్వకంగా దానము ఇవ్వవలెను. లేదా $1^1/_4$ కె.జి నానబెట్టిన శనగలు+400 గ్రా. బెల్లము గోమాతకు తినిపించవలెను. గురువారంరోజు గుడిలోవున్న నవగ్రహములలో గురుగ్రహము పాదాలవద్ద పసుపురంగు గల పుష్పములు పెట్టి దీపారాధనచేసి నవగ్రహస్తోత్రములలో గురుగ్రహ స్తోత్రము 16సార్లు (ప్రదక్షిణంచేస్తూ పఠించవలెను. జన్మనక్షత్రం రోజున ఉదయం శివాలయములో శివునకు ఏకరుద్రాభిషేకం, లేదా శివ అష్టోత్తర పూజ చేయించవలెను. గురవారం రోజున శివపంచాక్షరీ స్తోత్రం చదువుతూ అశ్వర్థవృక్షమునకు 16సార్లు ప్రదక్షిణములు చేయవలెను. ఇంకను గురువారము రోజున జత పసుపు వస్త్రములు దక్షిణతోసహా బ్రాహ్మణునకు సంకల్పపూర్వకంగా దానమియ్యవలెను. నిత్యం నవగ్రహస్తోత్రములు చదువవలెను.

**నిషేధం :** మాంసాహారం / మద్యం పనికిరాదు. బీదలకు అన్నదానం 5 /10 మందికి నెలకు ఒకసారి విధిగా చేయవలెను.

### 6. శుక్రగ్రహం - శాంతి విధానము

జన్మ జాతక చక్రములో శుక్రగ్రహం బలహీనమై చెడు ఫలితములు జరుగుచున్నప్పుడు ఈ క్రింది శాంతి విధానము 100% భక్తి / శ్రద్ధలతో ఆచరించవలెను.

1. శుక్రవారము రోజున ఉదయం శుక్రహోరలో శుక్రమంత్ర జపం 20,000 చేయించవలెను. దీనిలో 10% తర్పణం, దానిలో 10% అన్నదానం విధిగా చేయవలెను. (ఇంట్లో జపములు చేయరాదు. శివాలయములో చేయించవలెను)
2. శుక్రవారము రోజున శ్రీమహాలక్ష్మి అమ్మవారిని పూజించవలెను. అదే రోజు శ్రీమహాలక్ష్మి ఆలయమునకు వెళ్ళి 20 ప్రదక్షిణములు చేయవలెను.
3. శుక్రవారము గోమాతను పూజించవలెను. గోవుకు నానబెట్టిన అలచందలు 1¼ కె.జి. + 400గ్రా బెల్లం తినిపంచవలెను. (నెలకు ఒకసారి Compulsory)
4. శుక్రవారం రోజున అష్టలక్ష్మిస్తోత్రం చదివి బ్రాహ్మణునకు 1¼ కె.జి ఆలచందలు దక్షిణతాంబూలములతో సంకల్పపూర్వకముగా దానము ఈయవలెను. లేదా వారమునకు ఒకసారి ఒక కె.జి బొబ్బర్లు బ్రాహ్మణునకు దానం ఇవ్వవలెను.
5. ఏకాదశినాడు ఉపవాసం వుండి కనకధారాశ్తోత్రం పఠించి శ్రీమహాలక్ష్మిదేవికి పాయసము నివేదనచేసి ప్రసాదం స్వీకరించవలెను.
6. స్వాతీ నక్షత్రం శుక్రవారం కలిసిననాడు శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజచేసి ఆపూజా కుంకుమని నిత్యం పెట్టుకోవలెను.
7. శుక్రవారము రోజున 8మంది ముత్తైదువులకు సాయం సంధ్యవేళలో పండూతాంబూలం ఇవ్వవలెను. ఎర్రపూలు సమర్పించవలెను.

   **నిషేదం :** మద్యపానం / మాంసం పనికిరాదు. Compulsory 5 / 10 మంది బీదలకు అన్నదానం నెలకు ఒకసారి.

వచ్చే సంచికలో మిగిలిన గ్రహాలకు సంబంధించిన వివరములు తెలుపగోరతాను.

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు**

ఈ పై విషయములు వ్రాయుటకు నాకు అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ (సిడ్నీ) (ఆస్ట్రేలియా) వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



**రచయిత :**
పి.వి.యల్.కె.ప్రసాద్,
జ్యోతిష్యరత్న,
అయోధ్యానగర్ - 20-3/1-34,
గాంధీనగర్ (పి.ఓ.)
విజయవాడ - 520 003.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము,
ఇండియా.

Email : prasadastrologer.pp43@gmail.com
Cell: No. +61 9000909146

విజయవాడ,
10/05/2018

❖❖❖❖❖

# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకానాం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||


- శ్రీ మధు మద్దాలి,సిడ్నీ


శంకరులు తన తల్లి ఆశీర్వాదమును గైకొని తన గురువు పాదపద్మములను ఆశ్రయించ బయలుదేరిరి. శంకరుడు త్రోవలో నదులను నగరములను పర్వతములను అడవులను మనుజుల వేషభాషలను ఆచార వ్యవహారాలను పశువులను మరియు విచిత్రమైన దృశ్యములను తిలకించు, క్షేత్రములను దర్శించుచు ముందుకు సాగెను. గురువు పాదపద్మములను చేరుటయే సంకల్పంగా గల శంకరుడు, త్రోవలో ఒక నదిని గాంచెను అది నర్మదానది శంకరుడు ఆ నదిలో అనుష్టానములు పూర్తి గావించుకొని ఆ వనములోకి ప్రవేశించెను అది శ్రీ గోవింద భగవత్పాదుల వారి వనము.

శ్రీ గోవింద భగవత్పాదుల వారి గుహను ముమ్మారు ప్రదక్షిణం గాంచి ద్వారమున సాష్టాంగ నమస్కారంచేసి వారికి మ్రొక్కి ఎవడు శ్రీమహావిష్ణువుకు మెత్తని సెజ్జగానయ్యనో ఎవడు మహాదేవుని కాలి అందియగానయ్యనో ఈ భూమండల మంతయు ఎవడు తన తలపై తేలికగా మ్రోయుచూ ఉన్నాడో అట్టి ఆదిశేషుని అవతారమైన ఓ గురుదేవా మీరు సర్వవ్యాపకుడు నిన్ను భజించుచున్నాను మీరే నాకు దైవము నన్ను అనుగ్రహింపుము. మీరు సుగుణపూర్ణులు శ్రీ వ్యాస మహర్షి కుమారుడైన శుకమహర్షి నివృత్తి మార్గమును అనుసరించి చిదాకాశమున నిత్యము విహరించుచుండెను. అతని శిష్యుడు గౌడపాదులు, వారి నుండి బ్రహ్మ తత్వమును జరిగినట్టి మహానీయులు మీరు. గురూత్తమా అట్టి మిమ్ము బ్రహ్మనిష్ఠ కొరకు మాటిమాటికి మ్రొక్కుచున్నాను.

గోవింద భగవత్పాదులు - "నీవెవరవు?"

శంకరులు - "స్వామి! నేను నేల కాను నీరును కాను గాలిని కాను నింగిని కాను వీటన్నింటి గుణములను కాను, కేవలం శివము నేను", అని బదులిచ్చెను.

గోవింద భగవత్పాదులు - లోకశుభంకరుడవైన శంకరా నీవు సాక్షాత్తుగా శంకరుడు జ్ఞాన కాండను పునరుద్ధరింప నవతరించిన దివ్యపురుషుడవు. లోక ప్రియుడవు.

శంకరుడు - స్వామి మీ పాదపూజ చేసెదను దయతో నన్ను అనుగ్రహింపుము.

శ్రీ గోవింద భగవత్పాదులు శంకరుల భక్తికి సంతోషించి పూర్ణమైన అనుగ్రహముతో మహా వాక్యములను ఉపదేశించెను. ఈప్రకారముగా శంకర యతీంద్రులు సన్యాసమనెడి పరమహంస తత్వమును పొందిరి. సత్యవతికి శ్రీ పరాశర మహర్షికి కలిగిన సంతానం శ్రీ వ్యాసమహర్షి. ఆ వ్యాసమహర్షికి వైరాగ్యశాలి దిగంబరుడు చిదంబర విహారి అయినా శుక యోగి పుత్రుడు. శుకయోగి శిష్యులు గౌడపాదాచార్యులు. వారి శిష్యులు, సాక్షాత్తు పతంజలిమహర్షి అవతారమైన శ్రీ గోవింద నాథ యతీంద్రులు, వారి శిష్యులు శంకరభగవత్పాదులవారు. ఇది బ్రహ్మవిద్యా సాంప్రదాయ క్రమము.

నర్మదానది చుట్టుపక్కల ఎన్నో గ్రామములు ఉన్నాయి ఒకసారి ఎడతెరిపిలేకుండా ఐదురోజులపాటు రాత్రింబగళ్ళు వర్షం కుండపోతగా గ్రామములు కొట్టుకు పోవుచున్నది. గోవింద భగవత్పాదులు నిశ్చల సమాధిలో ఉండుట చూచి

తనకమండలమును అభిమంత్రించి నర్మదా నదిని ప్రార్థించి (నర్మదాష్టకం) నదీ ప్రవాహమంతయూ శంకరభగవత్పాదులవారు తన కమండలంలోకి ప్రవేశింప చేశారు.

ఈ లీల వృత్తాన్ని విన్న గోవింద భగవత్పాదులు తన శిష్యుని యోగసిద్ధి కి సంతోషించి ఇలా చెప్పారు పూర్వమొకప్పుడు హిమవత్ పర్వతమున అత్రి మహర్షి సత్రయాగము చేయబడినప్పుడు వేదవ్యాస మహర్షిని బ్రహ్మ సూత్రములకు భాష్యము రక్షించమని కోరగా ఆయన నాకు ఒక శిష్యుడు లభిస్తాడని, ఏ శిష్యుడైతే నదీ జలాన్ని తన కమండలములో బంధిస్తాడో అతడు భాష్య రచన చేయగలడని చెప్పారు. కాబట్టి నువ్వు ముక్తి క్షేత్రమైన కాశీ క్షేత్రమునకు వెళ్ళి విశ్వేశ్వరుని సేవించి బ్రహ్మ సూత్రములకు భాష్యము వ్రాసి తత్వ పద్ధతిని వెల్లడించమని గురువు గారు ఆదేశించారు. శంకరులు గురు శాసనాన్ని శిరసావహించి కాశీ పట్టణానికి బయలుదేరినారు.

|| నర్మదాష్టకం ||

1)

సబిన్దుసిన్ధుసుస్ఖలత్తరఙ్గభఙ్గరఞ్జితం
ద్విషత్సు పాపజాతజాతకాదివారిసంయుతమ్ ।
కృతాన్తదూతకాలభూతభీతిహారివర్మదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౧॥

2)

త్వదమ్బులీనదీనమీనదివ్యసమ్ప్రదాయకం
కలౌ మలౌఘభారహారిసర్వతీర్థనాయకమ్ ।
సుమచ్ఛకచ్ఛనక్రచక్రవాకచక్రశర్మదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౨॥

3)

మహాగభీరనీరపూరపాపధూతభూతలం
ధ్వనత్సమస్తపాతకారిదారితాపదాచలమ్ ।
జగల్లయే మహాభయే మృకణ్డుసూనుహర్మ్యదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౩ ॥

4)

గతం తదైవ మే భయం త్వదమ్బు వీక్షితం యదా
మృకణ్డుసూనుశౌనకాసురారిసేవితం సదా ।
పునర్భవాబ్ధిజన్మజం భవాబ్ధిదుఃఖవర్మదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౪॥

5)

అలక్ష్యలక్షకిన్నరామరాసురాదిపూజితం
సులక్షనీరతీరధీరపక్షిలక్షకూజితమ్ ।
వసిష్ఠశిష్టపిప్పలాదికర్దమాదిశర్మదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౫॥

6)

సనత్కుమారనాచికేతకశ్యపాత్రిషట్పదైః
ధృతం స్వకీయమానసేషు నారదాదిషట్పదైః ।
రవీన్దురన్తిదేవదేవరాజకర్మశర్మదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౬॥

7)

అలక్షలక్షలక్షపాపలక్షసారసాయుధం
తతస్తు జీవజన్తుతన్తుభుక్తిముక్తిదాయకమ్ ।
విరిఞ్చివిష్ణుశంకరస్వకీయధామవర్మదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౭॥

8)

అహో ధృతం స్వనం శ్రుతం మహేశికేశజాతటే
కిరాతసూతబాడబేషు పణ్డితే శఠే నటే ।
దురన్తపాపతాపహారి సర్వజన్తుశర్మదే
త్వదీయపాదపఙ్కజం నమామి దేవి నర్మదే ॥ ౮॥

9)

ఇదం తు నర్మదాష్టకం త్రికాలమేవ యే సదా
పఠన్తి తే నిరన్తరం న యన్తి దుర్గతిం కదా ।
సులభ్యదేహదుర్లభం మహేశధామగౌరవం
పునర్భవా నరా న వై విలోకయన్తి రౌరవమ్ ॥ ౯॥

**జయ జయ శంకర హర హర శంకర**

**జయ జయ శంకర హర హర శంకర**

సశేషం......

❖ ❖ ❖ ❖ ❖



పచ్చని చిలుకలు

ప్రణవి గొల్లపూడి

❖❖❖❖❖


Belhaven Manor

a function lounge

82 Station Street,
Wentworthville-2145

Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683

e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au


❖❖❖❖❖

తెలుగు వ్యాకరణము (ఛందశ్శాస్త్రం) (3వ భాగము)



3.త్ర్యక్షర గణాలు .........

మూడేసి అక్షరాలతో ఏర్పడే గణాలు (పదాలు)అని అర్థం ,ఒక గురువు రెండు లఘువులు అంటే UII ఇలాగే వ్రాయాలి (IUI ఇలావ్రాయకూడదు గణం పేరు మారి పోతుంది)అలాగే గురులఘువుల స్థానాన్ని బట్టి ఈగణాలకు పేర్లు ఉన్నాయి,

1.ఆది గురువు .. ..UII .. భ గణం రాముడు

2.మద్యగురువు.... IUI .., జ " విశాలి

3.అంత్యగురువు ...,IIU ... స " సుమతీ

4.అన్నీగురువులు..UUU.., మ " శ్రీరామా

5.ఆది లఘువు ....IUU .. య " రమేశా

6.మద్యలఘువు... UIU .,,ర " రాముడా

7.అంత్యలఘువు ..,UUI .., త " శ్రీ రామ

8.అన్నిలఘువులు..I I I ..,న " యమున

(భ జ స మ య ర త న)

ఈ పై పద్ధతి కష్టతరము అనుకుంటే మరో పద్ధతి,,,,.,

ఆది గు మద్య గు అంత్య గు అన్నీగురువులు<br>
U I I I U I I I U UUU<br>
భ జ స మ

ఆది ల మద్య ల అంత్య ల అన్నీలఘువులు<br>
IUU U I U UUI I I I<br>
య ర త న

(భ జ స మ య ర త న)ఈ పై పద్ధతి కూడ కష్టతరం అనిపించిన యెడల అతి తేలికగా ఉండే మరో పద్ధతి చూద్దాం.

ఒక మహాత్ముడు ఒక వాక్యాన్ని కనిపెట్టాడు అది,,,"య మా తా రా జ భా ను స లగం"

పైవాక్యానికి గురు లఘువులు గుర్తిస్తే ఎలా ఉంటుందో చూద్దాం ,

I U U U I U I I I U
యమాతా రాజభాను సలగం

ఇప్పుడు ఈవాక్యంతో మూడు అక్షరాల ఎనిమిది గణాలు ఎలా ఏర్పడతాయో చూద్దాం ,

I U U
య మా తా,,,,,,,,,,,,,య గణం

U U U
మా తా రా ..,,,,,,,,,,మ గణం

U U I
తా రా జ ....,,,,,, త గణం

U I U
రా జ భా,,,,,,,,,,,,, ర గణం

I U I
జ భా ను.......... జ గణం

U I I
భా ను స,,,,,,......భ గణం

I I I
ను స ల........,,,న గణం

I I U
స ల గం.........,,స గణం

("లగం" అనే రెండు అక్షరాలు వాక్య నిర్మాణార్ధమై అదనంగా చేర్చుకొనబడినవి) ఈ వాక్యం తప్పు లేకుండా సాదన చేయవలెను లేనిచో గణనిర్మాణం పూర్తిగా మారిపోతుంది, గణ విభజనకు ఇది అత్యంత కీలకమైన వాక్యం గా గుర్తించ బడినది .,,

4.చతురక్షర గణాలు .,,,.......నాలుగు అక్షరాలతో ఏర్పడిన గణాలకు చతురక్షర గణాలు అని పేరు.ఇంతకు ముందు మనం నేర్చుకున్న 8 త్ర్యక్షర గణాలకు గురువు ను అదనంగా చేర్చి 8 గణాలు, లఘువు ను చేర్చి 8 గణాలు మొత్తం 16 గణాలు వ్రాసిన ఎడల అవే చతురక్షర గణాలు...

a.మూడక్షరాల గణాలకు గురువు చేరిన ఏర్పడే 8 గణాలు .,

U I I U
1.భగణం+గురువు భగ ,,,,,,,,, రామునితో

I U I U
2.జగణం+గురువు " జగ రమేశుకున్

I I U U
3.సగణం+ "గురువు.. సగ రమణేశా

I U U U
4.యగణం+ గురువు. యగ    యమాతారా

U I U U
5.రగణం + " రగ    నిర్ణయాలా

U U I U
6.తగణం + " తగ    శ్రీరాముడా

U U U U
7.మగణం+ " మగ    సీతారామా

I I I U
8.నగణం + " నగ    యమునతో

bమూడుక్షరాల గణాలకు లఘువు చేర్చినచో ఏర్పడే 8 గణాలు

U I I I
1.భగణం+లఘువు భల    శ్రీధరుడు

I U I I
2.జగణం+ " జల    గిరీశుని

I I U I
3.సగణం+ " సల    ప్రియరాణి

I U U I
4.యగణం+ " యల    యమాతార

U I U I
5.రగణం + " రల    నాగలక్ష్మి

U U I I
6.తగణం + " తల    నాదేశము

U U U I
7.మగణం + " మల    సీతారామ

I I I I
8.నగణం + " నల    నరహరి

ఈవిధంగా మూడక్షరాల గణాలకు గురులఘువులను చేర్చి 16 గణాలు గుర్తించారు కాని నల,,,నగ,,,,సల అనే 3 గణాలు మాత్రమే ఛందశ్శాస్త్రంలో ముక్యమైనవిగా పండితులు గుర్తించారు.

ఉప గణాలు

చతురక్షర గణాలు16 గా గుర్తించినప్పటికి వాడుకలో ఉన్నవి మాత్రము మూడే అవి "నల" "నగ" "సల"అనే గణాలు మాత్రమే మిగిలినవి ఊహాత్మకాలు,,

I I I I
1.నలము నగణం+లఘువు నరహరి

I II U
2.నగము నగణం+గురువు నరహరీ

I I U I
3.సలము సగణం+లఘువు సురరాజు

పైన ఉదహరించిన మూడు గణాలు మాత్రమే చతురక్షర గణాలలో ముక్యమైనవి పద్య రచన చందస్సు లో పై మూడు చతురక్షర గణాలు వాడుకలో ఉన్నవి.

స్వభావాన్ని బట్టి గణ విభజన,,,,....,,ఉప గణాలు ..

స్వభావం అనగా ద్వ్యక్షర ,త్ర్యక్షర, చతురక్షర గణాలను విడదీసి వాటి స్వభావం తెలియచేసే గణాలు అని భావం,కాని ఛందశ్శాస్త్ర పండితులు వీటిని ఉప గణాలుగా గుర్తించారు,

ఉప గణాలు అనగా

"నల" "నగ" "సల" "భ" "ర" "త"అనే

ఈ ఆరు గణాలు ఇంద్ర గణాలు అని,

"గల" "నగణం" ఈ రెండు సూర్య గణాలు.,

సూర్య గణాలు ,,

"గల",,,"నగణం"(2)

గల శౌరి U I

నగణం యమున I I I

ఇంద్ర గణాలు

"నల" "నగ" "సల" "భ" "ర" "త"(6)

a,నల -IIII-- విజయుడు

b,నగ-IIIU- -నరహరీ

c.సల-IIUI--సురరాజు

d,భ-UII --రాముడు

e,ర-UIU -- తోటలో

f.త-UUI --రారాజు

ఉప గణాలు .ఇవి మూడు రకాలు,,,

1,సూర్య గణాలు 2.ఇంద్ర గణాలు 3.చంద్ర గణాలు.

"సులక్షణ సారం" అనే ఛందశ్శాస్త్రం లో ఈమూడు ఉప గణాలు గా గుర్తించారు.

ఇవి మూడు రకాలు,,,

1,సూర్య గణాలు 2.ఇంద్ర గణాలు 3.చంద్ర గణాలు.

"సులక్షణ సారం" అనే ఛందశ్శాస్త్రం లో ఇంద్ర గణాలు సూర్య గణాలను సులభంగా గుర్తుంచుకోవటానికి ఒక పద్యం చెప్ప బడింది

కం.

"నల నగ సల భ ర త లు నా
నెలమిని నీయారు గణము లింద్రగణంబుల్
గల నగణములీ రెండును
జలజాప్త గణంబులయ్యె జగదాధారా!"

జలజాప్తుడనగా సూర్యుడు ,,,

.....సశేషం

❖❖❖❖❖


www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖

# భారతీయ సాంప్రదాయం

# నమస్కారం విశిష్టత

సేకరణ: శ్రీ బొగ్గవరపు మల్లికార్జున రావు



సువిశాల ప్రపంచములో భారతీయ సంస్కృతీ ఎంతో సుందరమైనది. ఈ భారతీయ సంస్కృతి గంభీరమైనదిగా ప్రపంచమంతా సకల జనులందరి చేత ఆమోదించబడటం, గౌరవించబడటం భారతీయులుగా సంస్కృతి పరిరక్షణ వారసులుగా మనందరికీ గర్వకారణం .

మన సాంప్రదాయం, ఆచార వ్యవహారములే భారతీయులుగా మనమందరం ఒకరినొకరు నమస్కారములు అని పలకరించుకొనే క్రమంలో వినమ్రతతో తల వంచి రెండు అరచేతులు హృదయం ముందర కలపటం జరుగుతుండటంతో మన ఎదుట వ్యక్తికి హృదయపూర్వకముగా నమస్కరిస్తున్నట్లుగా క్రియా రూపములో ప్రదర్శిస్తున్నాము.ఇలా శిరస్సు వంచి, చేతులు జోడించి మనం చేసే నమస్కార ప్రక్రియే మన దేశ సంస్కృతిని ఎల్లెడలా చాటి చెబుతూ గౌరవ ప్రక్రియ లో ప్రపంచ ప్రజలకు మాదిరిగా నిలిస్తుంది .

నమస్కారమనేది ఆద్యాత్మిక పరంగా ఇంకా లోతైన అర్థాన్ని సూచిస్తుంది. ప్రాణ శక్తి, దివ్యత్వం, ఆత్మ, పరమాత్మ అందరిలో ఒకేలా ఉండడంతో ఈ తత్వమును గుర్తించి రెండు చేతులు కలిపి తల వంచి ఇతరులను కలసినపుడు వారిలోనున్న దివ్యత్వమునకు నమస్కరిస్తున్నట్టుగా అర్థం. ఆయనే నేను అన్న భావాన్ని కలిగి ఉండటం నమస్కారం.

1. ప్రతుత్థానం: లేచి నిలబడి స్వాగతం పలుకుట .
2. నమస్కారం: నమస్కారం ద్వారా విధేయత వ్యక్తపరచటం.
3. ఉపసంగ్రహణ: పెద్దలు, గురువుల పాదాలను తాకడం.
4. సాష్టాంగం: కాలు, మోకాళ్ళు, ఉదరం, నుదురు, అన్ని నేలను తాకేతట్లు పెద్దలు,గురువుల ముందు సాగిలపడి నమస్కరించడం.
5. ప్రత్యభివందనం: ప్రతినమస్కారం చేయుట.

కావున భారతమాత ముద్దు బిడ్డలమైన మనమందరం ఆద్యాత్మిక సంస్కృతిని తనలో నిలిపుకొన్న సంప్రదాయ నమస్కారం ద్వారా ప్రజల పట్ల మనకున్న గౌరవమును ప్రతిబింబించేలా ముందుకు సాగాలని వినమ్రతతో ప్రార్థిస్తున్నాను.

సాష్టాంగ నమస్కారం పురుషులు మాత్రమే చెయ్యాలి. స్త్రీలకు నిషిద్ధం.సాష్టాంగ ప్రణామం పురుషులు చేయవచ్చు. తమ ఎనిమిది అంగాలనూ, అంటే వక్షస్థలం, నుదురు, చేతులు, కాళ్లు, కళ్లు భూమిపై ఆన్చి నమస్కరించవచ్చు. కానీ స్త్రీలు సాష్టాంగ నమస్కారం చెయ్యాలనుకున్నప్పుడు ఉదరం నేలకు తగులుతుంది. ఆ స్థానంలో గర్భకోశం ఉంటుంది. ఇలా

చెయ్యటం వల్ల గర్భకోశానికి ఏదైనా కీడు జరిగే అవకాశం ఉంది. అందుకే ఇతిహాసాల్లో, ధర్మశాస్త్రాల్లో స్త్రీలను మోకాళ్లపై ఉండి నమస్కరించాలని చెప్పారు.

సాష్టాంగ నమస్కారము అంటే ఎనిమిది అంగాలతో చేయదగిన నమస్కారము అని పేరును బట్టి స్పష్టంగా అర్థం అవుతూనే ఉన్నది. అయితే ఏమిటి ఆ ఎనిమిది అంగాలు ?

ఈ శ్లోకం హృదయస్థం చేస్తే ఆ అంగాలన్నీ స్పష్టంగా గుర్తు ఉంటాయి. –

ఉరసా శిరసా దృష్ట్వా మనసా వచసా తథా

పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామో ష్టాంగ ఉచ్యతే

“అష్టాంగాలు”:- అంటే “ఉరసా” అంటే చాతీ, “శిరసా” అంటే తల, “దృష్ట్వా” అనగా కళ్ళు, “మనసా” అనగా హృదయం, “వచసా” అనగా నోరు, “పద్భ్యాం” అనగా పాదములు, “కరాభ్యాం” అనగా చేతులు, “కర్ణాభ్యాం” అంటే చెవులు. ఇలా “8 అంగములతో నమస్కారం” చేయాలి.

“మానవుడు” సహజంగా ఈ “8 అంగాలతో” తప్పులు చేస్తుంటారు. అందుకే “దేవాలయంలో” బోర్లా పడుకుని పై శ్లోకం చదువుకుంటూ “దేవునికి” నమస్కరించి “ఆయా అంగములు” నేలకు తగిలించాలి.

ఇలా చేయడం వల్ల మనం చేసినటువంటి పాపాలు తొలగి పుణ్యం లభిస్తుంది.

దేవాలయంలో సాష్టాంగ నమస్కారం దేవుడికి, ధ్వజస్తంభానికి మధ్యలో కాకుండా ధ్వజస్తంభం వెనుక చేయాలి.

ఉరస్సుతో నమస్కారం – అనగా నమస్కారము చేసేటపుడు ఛాతీ నేలకు తగలాలి.

శిరస్సుతో నమస్కారం – అనగా నమస్కారం చేసేటపుడు నుదురు నేలకు తాకాలి.

దృష్టితో – అనగా నమస్కారం చేసేటపుడు కనులు రెండు మూసుకుని మనం ఏ మూర్తికి నమస్కారం చేస్తున్నామో ఆ మూర్తిని చూడగలగాలి.

మనస్సుతో నమస్కారం – అనగా ఏదో మొక్కుబడికి నమస్కారం చేయడం కాకుండా మనసా నమ్మి చేయాలి.

వచసా నమస్కారం అంటే వాక్కుతో నమస్కారం – నమస్కారం చేసేటపుడు ప్రణవ సహితంగా ఇష్టదైవాన్ని మాటతో స్మరించాలి.

అంటే – ఓం నమశ్శివాయ అనో లేక ఓం నమో నారాయణాయ అనో నమస్కరించాలి.

పద్భ్యాం నమస్కారం – అంటే – నమస్కార ప్రక్రియలో రెండు పాదములు కూడా నేలకు తగులుతూ ఉండాలి.

కరాభ్యాం నమస్కారం అంటే – నమస్కారం చేసేటపుడు రెండు చేతులు కూడా నేలకు తగులుతూ ఉండాలి.

కర్ణాభ్యాం నమస్కారం అంటే – నమస్కారం చేసేటపుడు రెండు చవులు కూడా నేలకు తగులుతూ ఉండాలి. అంటే నమస్కారం చేసేటప్పుడుతలను అటూ ఇటూ తిప్పి చెవులను నేలకు ఆనించాలి.

ఈ సమాచారం నా స్వంతము కాదు. అనేక వ్యక్తుల రచనలు క్రోడీకరించి వ్రాసినది. ఆ మహానుభావులందరికీ హృదయపూర్వక నమస్కారములు.

❖❖❖❖❖




❖❖❖❖❖


SoftLabs®
Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT: SREENI PILLAMARRI P: 0410 756 040 | E: BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA


❖❖❖❖❖

# ఇక్కడా-అక్కడా?

శ్రీ యర్రంశెట్టి శాయి, హైద్రాబాద్

ఎప్పుడో పాతికేళ్ళ క్రితం అమెరికా వెళ్లిన రావ్ గారు గత కొద్ది రోజులుగా తన లాంటి చాలామంది లాగానే డైలమా లో పడ్డారు. అమెరికాలో సెటిలవాలా ఇండియాలో సెటిలవాలా? ఆ రోజు మామూలుగా వాకింగ్ కెళ్ళేసరికి ఆయన ఫ్రెండ్ విజయ్ కనిపిచాడు.

రేపు ఫామిలీ మొత్తం ఇండియా వెళ్లిపోతున్నాం-అన్నాడతను.

అదే మంచిదంటావా?

సెంట్ పర్సెంట్- అన్నీ ఆలోచించే డెసిషన్ తీసుకున్నా-ఇక్కడ కల్చర్కీ, మన దేశం కల్చర్కీ వాస్ట్ డిఫరెన్స్. మానసికంగా నేను ఈ కల్చర్ కి ఇమడలేను అనిపించింది.

ఆ తరువాత పది రోజుల్లోనే ఇద్దరు పిల్లలతో సహా ఇండియా వెళ్ళిపోయాడతను.

వెళ్లేముందు తన దగ్గర కొచ్చాడు.

ఇక్కడ కూడా లైఫ్ బాడ్ గా వుందని కాదు.కాని లాంగ్ రన్ లో ఇండియాలో ఉంటేనే బెటర్ గా ఉంటామేమో అనిపించింది-నా డెసిషన్ పిల్లలు లైక్ చేయటం లేదు గానీ వాళ్ళని కన్విన్స్ చేసాను.కొద్ది రోజులు ఇండియా లైఫ్ చవిచూసాక అప్పుడు మనం కాల్ తీసుకుందామని అన్నారు-

అతని నిర్ణయం కరక్టేనని రావ్ గారికి కూడా అనిపించింది.

తనలాగా డైలమా లో ఉన్నవాళ్ళు అక్కడే సెటిలవ్వాలని కొంత మంది అంటూంటే ఇండియాలో సెటిలవటం మంచిదని ఇంకొంతమంది అంటున్నారు.

రావ్ గారు ఎటూ డిసైడ్ చేసుకోలేక పోతున్నారు.

ఆయనలాంటి ఆలోచనలో పడడానికి కారణం కొద్ది సంవత్సరాల క్రితం తన కలీగ్ రాఘవేందర్ కూతురు చదువు కోసమని వేరే సిటీకి వెళ్ళిపోయింది.ఆ తరువాత ఒక అమెరికన్ యువకుడిని తీసుకొచ్చి మీ అల్లుడు అంటూ పరిచయం చేసింది.దాంతో రాఘవేందర్ మానసికంగా అప్సెట్ అయాడు.అక్కడితో ఆగకుండా తల్లిదండ్రులిద్దరినీ వదిలేసి భర్తతో శాన్ ఫ్రాన్సిస్కో వెళ్ళిపోయింది. ఆ తర్వాత కమ్యూనికేషన్ లేదు. వెంటనే ఇండియా లోని తన బంధువుల దగ్గరకు వెళ్ళిపోయాడు రాఘవేంద్ర రావ్ .

అప్పటినుంచి రావ్ గారికి తను కూడా ఇండియావెళ్ళిపోతే బెటరేమో అనిపించింది.ఇండియాలో ఉంటే కుటుంబ వ్యవస్థ ఇంత దారుణంగా ఉండదు అన్న ఫీలింగ్ వచ్చింది. ఇంకోరోజు టీవీ ఆన్ చేసేసరికి ఆయన మనవడు చదువుతున్న స్కూల్లో తొమ్మిదేళ్ళ పిల్లడు గన్ తీసుకొచ్చి నలుగురు ఫ్రెండ్స్ ని కాల్చేశాడని న్యూస్ వస్తోంది.కంగారుగా కొడుక్కి ఫోన్

చేసాడు.రోజంతా టెన్షన్.చివరకు మనవడు సేఫ్ అని తెలిసింది.ఇదే ఇండియాలో అయితే ఇలాంటి గన్ కల్చర్ ఉండదు-అనుకున్నాడాయన.

ట్రంప్ గెలవటంతోనే అక్కడ జాతి విద్వేషం మొదలయింది. ఇండియన్స్ భయం గా రోజులు గడపాల్సిన పరిస్థితి. రావ్ గారు ఇంకా అప్సెట్ అయారు.

ఆ తర్వాత టైమ్ పాస్ సమస్య వచ్చింది- ముఖ్యంగా రిటైర్ అయాక.

ఫ్రెండ్స్ గానీ చుట్టు పక్కల వాళ్ళు గానీ ఎవరికి వాళ్ళు గోడలు కట్టుకుని కూర్చున్నారు. పక్కింటి వాళ్ళతో వెదర్ గురించి మాట్లాడాలన్నా ముందు ఫోన్ చేయాలి.

నేను వెదర్ గురించి ఒక నిమషం మీతో మాట్లాడాలనుకుంటున్నా-మీ ఇంటికి రావచ్చా?అని అడగాలి.

సారీ-ఇవాళ కుదరదు.ఒక వారం పోయాక ఏడేట్ న కుదురుతుందో మెయిల్ చేస్తాను అంటాడతను.

అంత గా ఓవర్ ఫార్మాలిటీస్-దాంతో లోన్లీనెస్!

ఫ్లోరిడాలో బీచ్ ల కెళ్ళినా లాస్ వేగాస్ లో కాసినోల కెళ్ళినా –ఎక్కడి కెళ్ళినా ఆ లోన్లీనెస్ అనేది హాంట్ చేస్తూనే ఉంటుంది.అది ఇండియన్స్ కే అనికాదు. అమెరికన్స్ కి కూడా.కానీ వాళ్ళు దానికి బాగా అలవాటు పడిపోయారు.

ఇండియాలో అయితే ఫ్రెండ్స్ దగ్గరకూ, బంధువుల ఇళ్ళకూ ప్రీ అపాయింట్ మెంట్ లేకుండా వెళ్ళవచ్చు.హాపీగా టైమ్ పాస్ చేయవచ్చు.ఎప్పుడూ పెద్ద ఎత్తున పెళ్ళిళ్ళూ,పేరంటాలూ జరుగుతూనే ఉంటాయ్.అప్పుడయితే బంధు మిత్రులతో చాలా హాపీగా టైమ్ స్పెండ్ చేయవచ్చు.

అదీగాక ఎక్కువ ఉమ్మడి కుటుంబాలు-పిల్లలూ,మనవలూ-ఇల్లు ఎప్పుడూ సందడిగా ఉంటుంది.

ఈ ఫాక్టర్స్ అన్నీ ఆలోచించి చివరకు తను కూడా ఇండియా వెళ్ళి సెటిలై పోవాలని డిసైడ్ చేసుకున్నారు.

ఇక్కడ హాపీ గానే ఉన్నారుగా? ఇండియాకెందుకు వెళ్ళటం?అడిగారు కొడుకూ కూతురు.

ఇది హాపీనెస్సా? ఫామిలీ వాల్యూస్ లేవు-ఫామిలీ సెంటిమెంట్స్ లేవు-అందరూ కలసి మెలసి గడిపే సోషల్ లైఫ్ లేదు. ఎటు చూసినా గన్ కల్చర్-సెక్యూరిటీ లేదు-తల్లిదండ్రు లెక్కడో-పిల్లలెక్కడో-ఇడియట్ బాక్స్ చూద్దామా-సెక్స్ ,వయొ లెన్స్,క్రైమ్ –

అదే ఇండియాలో చూడు-మన సంస్కృతీ,సాంప్రదాయాలూ,కలసి ఉండే కుటుంబాలూ,ఎప్పుడూ ఆప్యాయంగా పలుకరించుకునే స్నేహితులూ,బంధువులూ-మన కల్చర్ ని ప్రతి బింబించే సోషల్ లైఫ్ –కుటుంబ విలువలను గౌరవించే సినిమాలూ,టీవీ సీరియల్సూ-అంటూ ఒక పెద్ద లెక్చర్ ఇవ్వబోయాడు గానీ పిల్లలు మధ్యలోనే కట్ చేసారు.

ఓకే డాడ్-మీరూ మమ్మీ వెళ్లి అవన్నీ ఎంజాయ్ చేయండి-బెస్టాఫ్ లక్ –మాకు ఈ లైఫే బాగుంది-

రావ్ గారు షాక్ అవకపోయినా పిల్లలు అంత బ్లంట్ గా చెప్తారని ఊహించలేదు.

రావ్ గారూ ఆయన సతీమణీ ఇండియా వచ్చేసారు.

ఇండియాలో ఫ్రెండ్సూ,బంధువులూ ఎయిర్ పోర్ట్ కొచ్చి తమను రిసీవ్ చేసుకుంటారని చాలా ఆశగా ఎదురు చూసారు గానీ-ఒక్కరు కూడా రాక పోయేసరికి షాకయ్యారు.

టాక్సీలో బావమరిది ఇంటికెళ్ళేసరికి అతను కిచెన్ లో ఉల్లిపాయలు కట్ చేస్తూ కనబడ్డాడు.

వారం నుంచీ మిసెస్ బెంగుళూర్ లో డాటర్ దగ్గరుంది-మీరు ఫ్రెష్ అవండి-కర్రీ పాయింట్ నుంచి కర్రీస్ తెస్తాను-భోజనం చేసేద్దాం-

అదేమిటి-మీ కోడలు వర్కింగా?

లేదు-కానీ ఆమెకు వంట రాదు-

అదేంటి? వంట రాకపోవట మేమిటీ?

ఎలా వస్తుంది?చిన్నప్పటి నుంచీ రెసిడెన్షియల్ స్కూలూ,కాలేజీ,వర్కింగ్ వొమన్స్ హాస్టలూ-ఇంకెక్కడ వస్తుంది?అదీగాక ఆమె నాగాలాండ్ అమ్మాయ్-

ఓ గాడ్-లవ్ మారేజా?

అవును-

రావ్ గారు షాకయ్యారు.

ఇండియాలో కూడా ఇలా దేశం కాని దేశం వాళ్ళను చేసేసు కుంటున్నారా?

మా తమ్ముడి కూతురు సర్దార్జీ ని చేసుకుంది.మా సిస్టర్ కొడుకు నేపాలీ అమ్మాయిని చేసుకున్నాడు –చెప్పాడతను.

ఓకే-ఓకే-

రావ్ గారు ఒక అపార్ట్ మెంట్ కొనుక్కుని హాపీగా సెటిలయ్యారు. మర్నాటి ఉదయం స్నానం చేద్దామంటే నీళ్ళు రాలేదు. సంగతేంటో తెలుసుకుందామని బయటి కొచ్చేసరికి అందరూ నీళ్ళ టాంకర్ కోసం ఎదురుచూస్తూ కనిపించారు.

నీళ్లెందుకు రావటం లేదు?

వుంటే కదా రావటానికి?మొత్తం సిటీ అంతా డ్రై అయిపోయింది-

మరి గవర్నమెంట్ ఏమీ స్టెప్స్ తీసుకోలేదా?

ఆ స్టెప్ పేరే వాటర్ టాంకర్-

ఎప్పుడొస్తుందది?

వాళ్లకి ఎక్కువ లంచం ఇస్తే త్వరగా వస్తాడు. కానీ మనం రోజూ అంత లంచం ఇవ్వలేము కదా?ఇంక వాడిష్టం-

ఇండియాలో ఇంకా లంచాలు తీసుకుంటున్నారా?

ఒకప్పుడు లేదుగానీ ఇప్పుడు దేశం బాగా డెవలప్ అయింది కదా-అన్నిటికంటే కర్రప్షన్ లో వరల్డ్ నంబర్ వన్-అంటే త్రీ ఫోల్డ్ ఇంక్రీజ్. ఇక ఇక్కడ లీగల్ సిస్టం డెడ్ గనుక అది పెరగటమే గాని తగ్గటం అంటూ వుండదు.ఇండియా ప్రాస్పర్ అవటం అంటే అదే.

మరి ఇప్పుడు స్నానం?

ఇంకా ఇండియా నీళ్ళు వంటబట్టినట్లు లేదు మీకు-మినరల్ వాటర్ కొనుక్కొని స్నానం చేయటమే-

పరిస్థితి ఇంత ఘోరమా ఇక్కడ?తను అమెరికాలో ఇన్ని సంవత్సరాలున్నాడు.ఒక్కరోజు కూడా నీళ్ళ సమస్య లేదు.

అప్పుడే మినరల్ వాటర్ వాన్ వచ్చింది.మినరల్ వాటర్ కొనుక్కుని స్నానం కానిచ్చాడు రావ్.

సాయంత్రం భార్యా భర్త లిద్దరూ బంధువులింటికి వెళ్ళారు.

అప్పటికే ఆ ఇంట్లో వాళ్ళు ఎవరిగదిలో వాళ్ళు టీవీ సీరియల్ చూస్తున్నారు.

ఇంటావిడ ఆప్యాయంగా పలుకరించి కూల్ డ్రింక్ పాక్ ఇచ్చింది. తాగండి-నేనీలోపల సీరియల్ చూసి వస్తాను అంటూ తన రూమ్లొ కెళ్లిపోయింది.

డ్రింక్ తాగబోతూండగా ఫేస్ బుక్ లో మెస్సేజ్ వచ్చింది.ఏ కంపెనీ కూల్ డ్రింక్ లో పెస్టిసైడ్స్ ఎంత పర్సెంటేజ్ వుందో చార్ట్ ఇచ్చాడు. ఆఖర్లో అవి తాగిన వాడికి కాన్సర్ తప్పదని రాశారు.వెంటనే ఇంటి వాళ్ళు చూడకుండా ఆ డ్రింక్ వాష్ బేసిన్ లో పోసేసారు ఇద్దరూ- సీరియల్ చూడడానికి  కెళ్ళినావిడ రెండు గంటలైనా తిరిగి రాలేదు.వాళ్ళమ్మాయి సెల్ ఫోన్లో మాట్లాడటం మొదలుపెట్టి గంటన్నర అయింది.అయినా ఆపలేదు.పనమ్మాయ్ వచ్చి చాయ్ తయారు చేసి అందరికీ ఇచ్చింది.ఇంకాసేపు చూసి పలుకరించే వాళ్ళు లేక చివరకు ఇంటికి బయల్దేరారు.

మెట్లు దిగుతూంటే అప్పుడే వెళ్లిపోతున్నారా-సీరియల్ టైమ్ లో వస్తే ఇదే ప్రాబ్లెం-ఓకే-అప్పుడప్పుడూ వస్తూండండి-సీరియల్ రాని టైమింగ్స్లో -అన్నారు వాళ్ళుహడావుడిగా బయటకు వస్తూ-

ఇంక చస్తే ఎవరింటికీ వెళ్ళగూడదని డిసైడ్ చేసుకున్నారు రావ్ గారు.తీరా ఇంటికి టాక్సీలో వెళ్తూంటే పెద్దగాలులతో పాటు వర్షం పడింది.దారిలో భవనాల మీదనుంచి పెద్ద శబ్దాలతో హోర్డింగ్స్ గాలిపటాల్లాఎగిరి దారిన పోయే వాళ్ళ మీద పడినాయ్.

అందులో ఒకటి రావ్ గారి టాక్సీ వేపు దూసుకోస్తూంటే ఇద్దరూ భయం తో కళ్ళు మూసుకున్నారు. అదృష్ట వశాత్తూ అది బైక్ మీద వెళ్తున్న ఒకతని మీద ఎగిరి పడేసరికి వాడి మెడ తెగి రోడ్ మీద పడిపోయాడు. రావ్ దంపతులు ఆ దృశ్యం చూసి షాకయ్యారు.

ఇంకా దారుణం ఏమిటంటే గాయపడిన వ్యక్తి చుట్టూ దారిన పోయేవాళ్ళు గుమికూడి సెల్ఫీలు తీసుకుంటున్నారు.

ఇవన్నీ ఇక్కడ మామూలే లెండి-మొన్నే పతంగ్ ల మాంజా తగిలి ఇద్దరి మెడ తెగిపోయింది-రోజు ఇలాంటివి ఏదోకటి –డ్రైవర్ చెప్తున్నాడు. ఇండియాలో రోడ్ల మీద అమాయక ప్రజల ప్రాణాలు పోతే ఆశ్చర్యం కాదు.పోకపోతేనే  ఆశ్చర్యం-చెప్పాడు టాక్సీ డ్రైవర్.

టాక్సీ డ్రైవర్ అతి కష్టం మీద గల్లీల్లోనుంచి టాక్సీని వాళ్ళింటికి తీసుకొచ్చాడు.

అలా హోర్డింగ్స్ పడి జనం చస్తూంటే ప్రభుత్వం ఆ హోర్డింగ్స్ ఎందుకు బాన్ చేయదు?డ్రైవర్ ని అడిగాడు రావ్.

సార్-ఇది ఇండియా-జనం ఎంత మంది పోయినా ఎవడూ పట్టించుకోడు. నాల్రోజులు ఇక్కడ వుంటే మీరే పట్టించుకోరు. కొన్ని వేలమంది పోయినా మనకేం ఫరక్ పడదు.అంత ఓవర్ పాప్యులేషన్-ఇక్కడ మనీ ముఖ్యం-ఆ హోర్డింగ్స్ మీద కోట్ల

రూపాయల రెవెన్యూ వస్తుంది కూర్పోరేషన్ కి. ఒకమనిషి పోతే వెయ్యి మంది పుట్టుకొస్తారిక్కడ-డబ్బు పోతే ఎవడిస్తాడు సార్?

రావ్ గారి గుండె వేగంగా కొట్టుకుంది- ఆ హోర్డింగ్ ఒకటి తమ టాక్సీ మీద పడ ఉంటే తామిద్దరూ ఈపాటికి పైకెళ్ళిపోయివుండేవారు. రాత్రి ఇద్దరూ బ్రెడ్ తింటూంటే అప్పుడే టీవీ లో సెంట్రల్ మినిస్టర్ మాట్లాడుతున్నాడు.

బ్రిటానియా తో సహా ఇండియాలో అనేక కంపెనీల్లో తయారు చేసే బ్రెడ్ లో బ్రోమైడ్ వుండాల్సిన దానికన్నా అధిక మోతాదులో ఉందనీ,దానివల్ల కాన్సర్ వస్తుందనీ చెప్తున్నాడు.అప్పటికే ఒక స్లైస్ తిన్న రావ్ గారు వెంటనే బ్రెడ్ అవతల పారేసి కొంచెం ఓట్స్ తిని పడుకున్నారు.

ఆ రోజు అర్ధరాత్రి చెవులు పగిలే శబ్దాలతో బాంబులు పేలటం వినిపించే సరికి రావ్ దంపతులు ఇంట్లోనుంచి బయటకు పరుగెత్తారు టెర్రరిస్ట్ ఎటాక్ ఏమో అనుకుని.

పక్కింటి వాళ్ళు రావ్ గారిని చూసి నవ్వారు.

ఇండియాలో ఈ పేలుళ్లు కామనే-ఎవరింట్లో ఏ ఫంక్షన్ జరిగినా లేక పండగలు జరుపుకున్నా ఇలా బాంబులు,పటా కాలు పేల్చటం సరదా-చెప్పారు అక్కడి వాళ్ళు.

పటాకాలు కాల్చటం వల్ల క్షణాల్లో ఆ ప్రాంత మంతా పొగతో నిండి పోయింది. ఆ పొగ కాలుష్యానికి ఒక్కసారిగా బ్రీతింగ్ ప్రాబ్లెం వచ్చింది రావ్ గారికి. మర్నాడు ఆ సమస్య ఎక్కువయేసరికి కార్లో డాక్టర్ దగ్గరకి వెళ్ళబోతూంటే రోడ్లన్నీ కారు వెళ్ళడానికి దారి లేకుండా దేవుడి మండపాలతో బ్లాక్ చేసేయడం కనిపించింది. మరో పక్క స్పీకర్స్ లో చెవులు పగిలే వాల్యూం తో సినిమా రికార్డ్స్ మోత.

నెల రోజుల వరకూ ఈ దేవుడి మండపాలు ఇంతే-పది కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్ళాల్సిందే –చెప్పారు అక్కడి వాళ్ళు.

రావ్ గారు ఆశ్చర్య పోయారు-ఇంకా ఇండియాని థర్డ్ వరల్డ్ అని ఎందుకంటున్నారో అప్పుడు అర్ధమయింది. ఇండియా లోని ప్రభుత్వాల ధ్రుష్టి లో మనిషి బ్రతుకు జంతువు కన్నా హీనం-

ఈ స్పీకర్ మోతలో ఈ బాంబుల మోతలో మనకు నిద్రెలా పడుతుంది?సౌండ్ పొల్యూషన్ పెరిగి రోగాలొస్తాయ్ కదా-అడిగారాయన.

సౌండ్ పోల్యూషనా? అంటే ఏంటి?అడిగారు పక్కింటి వాళ్ళు.

రావ్ గారు జవాబు చెప్పకుండా చెవుల్లో దూది పెట్టుకుని తలకు టవల్ చుట్టుకుని పడుకున్నారు.

మర్నాడు భోజనం చేసే సమయంలో టీవీలో న్యూస్ వస్తోంది.

కూరగాయలూ,పండ్లూ కెమికల్స్ తో నిండి ఉంటున్నాయ్ కనుక అవి తినకూడదని డాక్టర్లు అంటున్నారు-తింటే కాన్సర్ గారంటీ-

వెంటనే తింటున్న అన్నం వాంతి చేసుకున్నారు రావ్ దంపతులు-

ఉదయం పెద్దగా ఎవరివో ఏడుపులూ పెడబొబ్బలతో వారికి మెలకువ వచ్చింది.

ఏం జరిగింది? ఎదురుగ్గా ఉన్న ఫ్లాట్ వాళ్ళను అడిగారు. సెకండ్ ఫ్లోర్ లో వాళ్ళ కాలేజ్ గోయింగ్ గాళ్ ఆత్మహత్య చేసుకుంది-

ఓ-గాడ్-ఎందుకు?

ఎవడో పెళ్లి చేసుకుంటానని మోసం చేసాడంట-

వాడినే చేసుకోవాలని రూలేముంది? ఇండియాలో ఇంకా చాలా మంది ఎలిజిబుల్ బాచులర్స్ ఉంటారుగా-

వాళ్ళు జవాబివ్వలేదు. అంతకు ముందు రోజే ఇంకో అమ్మాయ్ ఆ కాలేజ్ చదువు చదవలేనని ఆత్మహత్య చేసుకుంది.తను ఆశ్చర్యపోతూంటే ఇవన్నీ ఇక్కడ నార్మలే అన్నారు అందరూ.

అంటే ఎంత పెద్ద చదువులు చదివినా ఇండియాలో అజ్ఞానమే హీరో-ప్రాపంచిక జ్ఞానం జీరో అని ఆయనకు అనిపించింది.

కాసేపటి తర్వాత టీవీ న్యూస్ లో ఇంకో ఐటం వస్తోంది.

ప్రేమించలేదని ఒక యువతీ మీదా ఆమె కుటుంబ సభ్యులమీదా యాసిడ్ కొట్టిన ప్రేమికుడు-

అందరూ ప్రాణాపాయ స్థితి లో ఉన్నారు-అయినా పోలీసులు వాడిని అరెస్ట్ చేయలేదు.ఎక్కడో దాక్కున్నాడంట.

రావ్ గారు షాకై చూస్తూంటే పక్క ఫ్లాటతను చెప్పాడు-

ఇవన్నీ ఇక్కడ చాలా కామన్-ఇండియన్ పీనల్ కోడ్ లో చాలా నేరాలకు శిక్షలే సరిగ్గా లేవు. ఒకటి రెండు ఉన్నా కేసులు తేలి శిక్ష పడేసరికి నేరస్తుడు ఎనభై ఏళ్ళు హాపీగా బ్రతికి నాచురల్ గా చనిపోయి ఉంటాడు.

ఆ సాయంత్రం వాకింగ్ కి వెళ్తూంటే వీధి కుక్కలు వారిద్దరినీ అటాక్ చేసి భయంకరంగా గాయ పరచినాయ్ –ఇద్దరి కాళ్ళూ చేతులకు రక్తం కారుతూంటే మామూలుగానే దారినపోయేవాళ్ళు కుక్కలతో సెల్ఫీలు దిగుతున్నారు. దగ్గరలో వున్న పోలీసు వచ్చి వారిని ఆ పక్కనే వున్న డాక్టర్ దగ్గరకు పంపించాడు.

డాక్టర్ వారిని చూస్తూనే డాగ్ బైటా?అనడిగాడు.

అవును-మీకెలా తెలుసు?

ఈ ఏరియా పిచ్చి కుక్కలకు ఫేమస్-అందుకే ఇక్కడ డిస్పెంసరీ ఓపెన్ చేసాను. నెలకు అయిదు లక్షలు మినిమం ఇన్కమ్- వారిద్దరికీ ఇంజెక్షన్స్ చేస్తూ చెప్పాడు.

ఇక్కడ పరిస్థితులు మరీ ఇంత దారుణమా? సిటిజెన్స్ రక్షించే వాళ్ళెవరూ లేరా?అడిగారాయన.

ఇండియాలో జంతువుల రక్షణకు ఆర్గనైజేషన్స్ కొన్ని వేలు ఉన్నాయ్-టెర్రరిస్ట్ లకూ,నక్సలైట్స్కి , క్రిమినల్స్ కీ –అందరికీ మానవ హక్కుల సంఘాలు వున్నై.ఎటొచ్చీ కామన్ మాన్ కే - ఏమీ లేవు-

అంటే?

ఇక్కడ మనుషులను జంతువుల్లాగా చూస్తారు సార్ –జంతువులను మనుషుల్లాగా చూసే NGO లు మాత్రం చాలా వున్నై .

ఓ గాడ్- ఓ గాడ్-

ఇద్దరికీ బాండేజ్ కడుతూంటే టీవీలో న్యూస్ వస్తోంది.

తప్ప తాగి కారు నడుపుతున్న యువకులు రోడ్ మీద వెళ్తోన్న చాలా మంది పాదచారుల మీదకు దూసుకు వెళ్ళడంతో నలుగురు మరణించారు-పదకొండుమంది గాయపడ్డారు-ఆ యువకులందరూ పరారీలో వున్నారు-

వాళ్ళు టాక్సీలో బయల్దేరేసరికి అప్పడే పది అంబులెన్సు పెద్ద సైరన్ తో వేగంగా వచ్చి ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఆగిపోయినాయ్

ఎవరో గుమికూడిన వాళ్లకు చెప్తున్నారు- చిన్న పిల్లల స్కూల్ బిల్డింగ్ కూలి పోయిందంట-పాతిక మంది పిల్లలు పోయారంట-

దారుణం-అమెరికాలో పిల్లలంటే ఎంత అపురూపంగా చూస్తారో తెలుసా?టాక్సీ అతన్ని అడిగాడు రావ్ గారు-

అంటూండగానే ఆయన వెనుక బస్ స్టాప్ లో నిలబడ్డ చాలామంది స్కూల్ పిల్లల మీద నుంచి ఒక లారీ వెళ్ళిపోయింది. మొత్తం రోడ్డంతా రక్తమయం-

ఆ దృశ్యం చూడలేక ఆయన కళ్ళు మూసుకున్నారు.

లారీ డ్రైవర్ ఫుల్ గా తాగి ఉన్నాడంట-సిటీలో ఇలాంటి సీన్లు మామూలే-ఎవరో అంటున్నారు.

ఇంటికి చేరుకొని టీవీ ఆన్ చేసేసరికి బ్రేకింగ్ న్యూస్ వస్తోంది.

స్కూల్లో విషాహారం తినడం వాళ్ళ రెండు వందల మంది విద్యార్థులు హాస్పిటల్ పాలయ్యారు- అందులో వందమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇలాంటి దిక్కు మాలిన దేశం లోనా-తన మనవడిని చదివించాలని తను అనుకుంది-

బంధువుల్లో కొంతమందితో కలసి కొన్ని పుణ్య క్షేత్రాల సందర్శించాలని బయల్దేరారు రావ్ దంపతులు . కానీ బీహార్ ఉత్తర ప్రదేశ్ ల వరకూ వెళ్లేసరికి వెనక్కు తిరగాల్సి వచ్చింది.

ఉత్తర్ ప్రదేశ్ లో నలుగురు దళిత్ గాళ్స్ ని ఎవరో రేప్ అండ్ మర్డర్ చేసి శవాలను చెట్లకు వేలాడ దీసారట-అందుకని ఆ ప్రాంత మంతా ఉద్రిక్తత నెలకొని ఉంది-పోలీసులు, ఊరేగింపులూ,లారీ చార్జీలూ, తగలబడుతున్న వాహనాలూ-అంతటా భయంకరమైన వాతావరణం-

అంటే ఇక్కడ ప్రజలు ఇంకా కులం మతం మూర్ఖత్వం లోనే మగ్గిపోతున్నారా?అందరూ ఇల్లు చేరుకున్నారు.

అప్పుడే ఇంకేదో గుళ్ళో జరిగిన జాతరలో భక్తుల తొక్కిస లాటలో వందమంది చనిపోయారని న్యూస్ లో చెప్తున్నారు.

ప్రతి సంవత్సరం అలాగే వందలమంది చస్తూనే వుంటారు అన్నాడు పక్కింటతను.

ఇలాంటి మూర్ఖపు ప్రభుత్వాలు పరిపాలించే చోటా తను సెటిల్ అవాలనుకుంటోంది- మనుషులు జంతువుల్లా బ్రతికే చోటా శేష జీవితం ప్రశాంతంగా గడపాలని తను వచ్చింది?

ఆ రాత్రి డైరీలో చాలా వాక్యాలు రాసుకున్నారాయన-

ఇండియా శరవేగంతో అభివృద్ధి చెందుతోందంటే అర్థం శరవేగంతో వెనక్కు ప్రయాణిస్తోంది-అని. చిన్నారి పిల్లల ప్రాణాలతో ప్రతి ఒక్కరూ చెలగాటా లాడే వాళ్ళే- స్కూళ్ళూ,బస్ లూ,లారీలూ, అవి చాలనట్లు స్కూల్లో ముక్కుపచ్చలారని గాళ్స్ ని రేప్ చేసే టీచర్లూ, ప్యూన్ లూ ,ప్రిన్సిపాల్సూ-

ఇక్కడ మనుషులను జంతువుల్లాగా జంతువులను మనుషుల్లాగా చూడటం అలవాటు.

ఆవులను పూజిస్తాం అని అందరూ అంటారు గానీ అవి తిండి,నీరు లేక ప్లాస్టిక్ సంచులు తిని చస్తూంటాయ్-

ఆవు మాంసం తిన్న వాళ్ళను కొంతమంది నరికి చంపేస్తారు.మిగతా జంతువులనన్నిటినీ చంపి తినొచ్చు-

ఎవరెంత నరక యాతన పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవు-

ఇక్కడ పదుల కొద్దీ పిల్లల్ని కని-పెంచలేక రోడ్ మీద వదిలేసే జనం ఎక్కువ- అలాంటి వాళ్ళను ఓట్ల కోసం ప్రభుత్వాలు ప్రోత్సాహిస్తాయ్-

ఇక్కడ ప్రభుత్వాలన్నిటికీ మద్యం మీదా ,గుట్కా ల మీదే మనుగడ.

ఇండియాలో రోజూ తెల్లారు జామున అలారం పెట్టుకుని నిద్రలేచి మాతృదేశానికి జై కొట్టాలని డిమాండ్ చేసే కుహనా వర్గం ఒకటి తయారయింది.జై కొట్టకపోతే వాళ్ళు దేశద్రోహులంట –

ఇదిలా ఉంటె ఓట్ల కోసం టెర్రరిస్ట్ లకు జై కొట్టే వర్గం ఇంకోటి తయారయింది-కాస్ట్ కోసం మర్డర్స్-మరో పక్క కన్న పిల్లలనే చంపేసే హానర్ కిల్లింగ్స్- భర్త మీద కోపం తో భార్య పిల్లల్ని చంపేయటం-భార్య శీలాన్ని అనుమానించి భర్త పిల్లల్ని చంపేయటం-

ఇవన్నీ చూస్తూంటే ఇదొక మెంటల్ దేశమని అనిపిస్తోంది. అప్పుడే టీవీలో న్యూస్ వస్తోంది.టెర్రర్ ఎటాక్ చేసిన టెర్రరిస్ట్ ను వదిలేయాలని రెండు మూడు పార్టీల వాళ్ళు డిమాండ్ చేస్తున్నారు. రావ్ గారికి ఆశ్చర్యం కలిగింది. అంటే తాము కూర్చున్న చెట్టు కొమ్మను తామే నరుక్కునే మూర్ఖత్వం-అవన్నీ రాసాక రావ్ గారికి మనశ్శాంతి కలిగింది.

ఇలాంటి మూర్ఖులున్న దేశం లోనా తామూ సెటిలవాలని అనుకుంటున్నారు.

మన దేశంతో పోల్చి చూస్తే అక్కడ వయొలెన్స్ జీరో అనుకోవచ్చేమో?అక్కడ చిన్న పిల్లల్ని ప్రాణంగా చూస్తారు. ప్రజల్లో ఇక్కడ ఉన్నంత మూర్ఖత్వం లేదు. ఎదుటి మనిషికి ఎంతో గౌరవం ఇస్తారు. అతిగా ఎవ్వరూ మాట్లాడరు. జనం ఎక్కడ పడితే అక్కడ ఈగల్లా ముసిరి వుండరు.అక్కడ కనిపించే పచ్చదనం,పరిశుభ్రత ఇక్కడ ఇంకో వందేళ్లైనా రాదు.

సడెన్గా అమెరికా తిరిగి వచ్చిన తల్లి దండ్రుల్ని చూసి పిల్లలిద్దరూ ఆశ్చర్య పోయారు.

అక్కడే సెటిలవుతా నన్నారుగా-వచ్చేశారేమిటి?అడిగాడు కొడుకు.

మనిషిని మనిషి గా గౌరవించే గొప్ప దేశం ఇది-ఇక్కడ ఉన్న చిన్న సమస్యలను ఎలాగోలా బేర్ చేయవచ్చు-కానీ అక్కడ ప్రతి క్షణం నరకమే-ఆఫీస్కి వెళ్ళినవాడు, స్కూల్ కి వెళ్ళిన పిల్లలు క్షేమంగా తిరిగొస్తారన్న నమ్మకం లేదు-ఎప్పుడు ఏం ఉపద్రవం జరుగుతుందో ఎవరికీ తెలీదు.ఎటు చూసినా చావులే -రైలు ప్రమాదాల్లో, బస్ ప్రమాదాల్లో, తాగి కార్లు నడిపే వాళ్ళూ,కెమికల్స్ తో నిండిన పాలూ,కూరగాయలూ,పళ్ళూ-మొత్తం నరకమే-గుక్క తిప్పుకోకుండా మాట్లాడాడాయన.

మీ డెసిషన్ కరెక్ట్-వప్పుకున్నారు పిల్లలు. ఆ తరువాత రావ్ గారు ఎప్పుడూ అమెరికాలోనే శేష జీవితం గడపాలన్న తన నిర్ణయానికి పశ్చాత్తాప పడే పరిస్థితి రాలేదు.

❖❖❖❖❖





❖❖❖❖❖









❖❖❖❖❖

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలకి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

## సాహసవనిత

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

విమల భోజనం చేసి వంటిల్లు సర్ది టి.వి. ఆన్ చేసింది. రిమోట్ తో ఛానెల్సన్నీ తిరుగుతోంది. ఒకచోట ఏదో సీరియల్...........ఒక స్వాములారు కళ్ళు మూసుకుని అర్థం కాని భాషలో ఏదో అరుస్తున్నాడు. అందరూ ఆయన కాళ్ళకి భక్తిగా పాదాభివందనాలు చేస్తున్నారు. ఆ స్వామి మొహం చాలా భయంకరంగా వుంది. ఏ కోణంలోంచి చూసినా మొహంలో దైవసంబంధమైన పవిత్రత కనిపించటల్లేదు. తరవాత సీన్ లో ఇంటికోడల్ని అత్త, ఆడపడుచు క్రూరంగా చూస్తూ పైకి నవ్వు పులుముకుని విషం కలిపిన పాలు తెచ్చి తాగమ్మా, తాగంటారు. మరో సీరియల్ లో.......ఒకమ్మాయి మంచం మీద పడుకునుంటే ఒకడు మొహం మీద దిండు పెట్టి ఊపిరాడకుండా గట్టిగా నొక్కి చంపడానికి ప్రయత్నిస్తున్నాడు. మరో ఛానెల్లో ఏదో సినిమా వస్తోంది. దొంగలు ఒకింటో జొరబడి మొగుడు పెళ్ళాల్ని చంపేసి నగలు, డబ్బు దోచుకుపోయారు. టి.వి.సీరియల్సు, సినిమాలు చూసి మనుషుల్లో మంచితనం నశించిపోయి అందరూ విలన్లుగా తయారవుతున్నారు. దొంగతనాలు చేస్తున్నారు. సమాజ బాధ్యత ఎవరికీ పట్టదెందుకో అనుకుంటూ టి.వి.కట్టేసి నిద్రకుపక్రమించింది విమల. భర్త శేఖరం ఆఫీస్ పనిమీద ఊరెళ్ళాడు. కూతురు, కొడుకు వివాహాలై ఇతరదేశాల్లో వుంటున్నారు. ఒంటరిగా వుండడం బాధాకరమే ఐనా ఒక్కోసారి తప్పదు. మాగన్నుగా నిద్ర పడుతుండగా గేటు తలుపు దబదబ చప్పుడవుతోంది. భయమేసింది విమలకి. భర్త అప్పుడే రాడు. ఎవరు ఇంత రాత్రివేళ తలుపు కొడుతుంటే? పోనీ కాలింగ్ బెల్ నొక్కచ్చు కదా? అన్నట్టు రాత్రి బెల్ స్విచ్ ఆఫ్ చేసింది. గేటు చప్పుడు ఇంకా ఎక్కువవుతోంది. విమలకి భయం పెరుగుతోంది ఏ దొంగలోనని. దేనికీ భయపడదు గాని దొంగాడంటే చచ్చేంత భయం. కష్టపడి కొనుక్కున్న వెండి బంగారాలు దోచేసి, పొడిచి చంపేస్తాడేమోనని. హనుమంతుడ్ని ధ్యానం చేస్తూ వంటగదిలోకి వెళ్ళింది. డబ్బాలో పెసలు తెచ్చి గుమ్మరించింది. దొంగాడొస్తే, ఆ పెసల మీద కాలెయ్యగానే ఢమ్మున జారిపడతాడు. వాడి బొంద, ఇంక వాడేం దొంగతనం చేస్తాడు? దెబ్బకి పలాయనం చిత్తగిస్తాడు. బీరువా తలుపులు తీసి, బట్టలన్నీ చిందరవందరగా పడేసింది. చేతికున్న బంగారుగాజులు తీసేసి రోల్డుగోల్డు గాజులు వేసుకుంది. గేటు చప్పుడు ఇంకా ఎక్కువవుతోంది. మనసుకి ధైర్యం చెప్పుకుని, సాహసం చేసి, బైట లైటు వేసి, మెల్లగా చప్పుడు చెయ్యకుండా కిటికీ తలుపు తెరిచి చూసింది. ఓ మానవాకారం కనిపించింది.

' నమస్తే అమ్మా! నేను వాచ్ మెన్ రాఘువయ్యని. వినాయకచవితి చందాకోసం వచ్చాను. కాలనీ ప్రెసిడెంటుగారు పంపారు.'

అమ్మయ్య! కాస్త దడ తగ్గింది. వీడి దుంప తెగ! ఎంత గాబరా పెట్టేసాడు?

' సారూళ్ళో లేరు రాఘువయ్యా. వచ్చాక ఇస్తారు.'

' అలాగే అమ్మా. సారొచ్చాకనే ఇవ్వండి. జాగర్తమ్మా. తలుపేసుకోండి. అసలే రోజులు బాగా లేవు.' అంటూ ఇంకా భయపెట్టి వెళ్ళాడు.

ఎంత భయపడింది అనవసరంగా? ఏ దొంగవెధవలో అయియుంటారనుకుంది. అనవసరంగా ఇల్లంతా చిందర వందర చేసింది. ఇప్పుడదంతా సర్దాలంటే అదో పెద్ద పని. పొద్దున్నే చేయొచ్చులే అనుకుని, ఫ్రిజ్ లో మంచినీళ్ళు తాగి, హనుమంతుడి దండకం చదువుకుంటూ మళ్ళీ నిద్రకుపక్రమించింది. నిద్ర బాగా పట్టేసింది.

మళ్ళీ గేటు చప్పుడు అవుతోంది. తరవాత తలుపు చప్పుడు. గేటుకి తాళం వేసింది. తలుపెలా చప్పుడవుతోందబ్బా? సందేహం లేదు. ఈసారి దొంగవెధవలే. అంటే గోడ దూకి తలుపులు డబడబా బాదేస్తున్నారన్న మాట! ఇప్పుడెలా? తలుపు తీస్తే పొడిచి చంపేస్తారేమో! ఐనా కిందంతా పెసలు ఒలకబోసిందిగా! కాని ఓపక్క భయం పీకుతూనే వుంది. మరోపక్క ఏ వెధవొచ్చినా ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలా అని ప్లాన్ వేస్తోంది.

ఒకవేళ లోపలికి రాగానే, ' ఏరా తమ్ముడూ! పదేళ్ళ క్రితం ఇంట్లోంచి వెళ్ళిపోయావు. ఇప్పుడొచ్చావా? పోన్లే, అక్క ఇంటికే వచ్చావు. అమ్మ నీకోసం బెంగ పెట్టుకుని ఎప్పుడో ఒకప్పుడు రాకపోతావా అని ఎదురు చూసి చూసి చనిపోయింది. అవున్రా, ఆ ఇద్దరూ ఎవరు? (ఆ దొంగ వెధవలు అని మనసులో అనుకుని) నీ స్నేహితులా? చూడు, ఎలా చిక్కిపోయావో? మొన్న రాఖీ పండక్కి నువ్వే గుర్తొచ్చావు. చిన్నప్పుడు ప్రతి ఏడూ రాఖీ కట్టేదాన్ని. గుర్తుందా? ఉండు, తెస్తా. ఇదిగో రాఖీ, కట్టించుకో.'

మళ్ళీ తలుపు టడటడా చప్పుడు. ' అక్కా! తలుపు తియ్యి త్వరగా. వర్షంలో తడుస్తున్నా.'

అరే, నిజంగానే నిజం తమ్ముడొచ్చాడే! అనుకుని చీపురుతో కింద ఒలకబోసిన పెసలు పక్కకి తుడిచి తలుపు తీసింది.

' ఏమే అక్కా! ఎంతసేపటికీ తలుపు తియ్యవేం? బావ ఫోను చేసి చెప్పాడు. కేంపుకెడుతున్నా. మీ అక్కకి తోడుగా వుండు. అసలే రోజులు బాలేవు, అంటే వచ్చాను. గేటుకి తాళం వేసుంటే ఎంతసేపని పిలవను? ఓపక్క వర్షం. అందుకే గోడ దూకి రావల్సొచ్చింది. ఏమిటీ, ఇల్లంతా ఇలా చిందర వందరగా వుంది? బీరువా తలుపులు తెరిచున్నాయి. దొంగలు పడ్డారా ఏమిటి?' అడిగాడు తమ్ముడు ఆనంద్.

' అదంతా తరవాత చెబుతాలే. ముందర బట్టలు మార్చుకో. బాగా తడిసిపోయాయి.'

రాత్రంతా భయంతొ నిద్ర లేదు విమలకి. ఐదు గంటలయింది. ఇంకో గంటలో పనమ్మాయి వస్తుంది. బ్రష్ చేసుకుని త్వరగా కింద బట్టలన్నీ తీసి మంచం మీద పడేసింది. అలావుంటే తుడవకుండా వెళిపోతుంది.

ఆనంద్ కి వేడిగా కాఫీ ఇచ్చింది. రాత్రి విమల భయపడడం, దొంగలు పడితే ఎలా ఎదుర్కోవాలో, తన ప్లానంతా చెప్పింది. ఆనంద్ పడీ పడీ నవ్వాడు. ' పోన్లే, మనింటి మొత్తానికి నువ్వే సాహసవనితవి! ఎందుకే అంత భయపడ్డం? దొంగలూ రారు, ఎవరూ రారు. నిశ్చింతగా వుండు.'

మర్నాడు అదే వీధిలో చివరింటివాళ్ళు వూరు వెళ్ళారు. వాళ్ళింట్లో కుక్క వుంది. ఐనా ఆ కుక్కకి మత్తు బిస్కట్లు పడేసి, అర్ధరాత్రి రెండింటికి తలుపులు బద్దలుకొట్టి, బంగారు నగలు, వెండి కంచాలు, డబ్బు దోచుకుపోయారు.

మళ్ళీ భయపడింది విమల తనింట్లో కూడా దొంగలు పడతారేమోనని. రాత్రి అవగానే భయం. ఇంటికి తాళం వేసి ఎక్కడికెళ్ళాలన్నా భయం పీకేస్తోంది. రాత్రి గుమ్మం దగ్గిర మళ్ళీ పెసలు ఒలకబోసింది.

ఆనంద్ విమల పరిస్థితి చూసి ధైర్యం చెప్పాడు. ' నువ్వేం భయపడకక్కా. నేనున్నానుగా? ఎందుకంత భయం? ఏ దొంగా రాడు. నువ్వు బెడ్ రూములో పడుకో. నేను హాలులో పడుకుంటాను. సరేనా?'

విమలకి తమ్ముడు ఎంత చెప్పినా దొంగల భయం పీకుతూనే వుంది. అదివరకెప్పుడూ వీళ్ళ కాలనీలో దొంగలు పడలేదు. కాని ఇప్పుడు కాలనీలో దొంగతనాలు జోరుగానే సాగుతున్నాయి. ఆ మధ్య రామారావుగారు అమెరికా వెళ్ళి మూడు నెలలుండి వచ్చారు. తాళాలు పగలగొట్టి వున్నదంతా వూడ్చేసారు.

ఒకసారి విమల, విమల భర్త శంకరం కూడా అమెరికా వెళ్ళి ఆరునెలలుండి వచ్చారు. అదృష్టం బాగుండి ఏ దొంగలు పడలేదు. ఇంట్లో బంగారాలు, వెండి వుంచలేదు. కొన్ని బ్యాంకు లాకర్లో పెట్టి, కొన్ని తీసుకుపోయారు. పైగా వీళ్ళది డోర్ లాక్. తాళంకప్ప వెయ్యనవసరం లేదు. అందుకని ఇంట్లో వున్నదీ, లేనిదీ ఎవరికీ తెలియదు. పైగా గుమ్మానికి గ్రిల్ తలుపులు కూడా వున్నాయి. ఆః...ఐనా ఎన్ని వుంటే మాత్రమేం? మహా మహా పెద్ద పెద్ద బంగారు షాపుల్నే అడుగునించి సొరంగాలు తవ్వి దోచేస్తున్నారు. తన ఇల్లో లెఖ్ఖా? దేవుడు కరుణించి, అదృష్టం బాగుండి తన యిల్లు సురక్షితంగా వుంది.

కొంతమంది అడిగారు, ' మీరు ఆరునెలలు అమెరికాలో వున్నారు. దొంగతనం జరగలేదు. మీరదృష్టవంతులు

అన్నారు. విమల ఆలోచిస్తూ ఏరోజు ఎలాంటిదో తెలీదు, మన జాగ్రత్తలో మనం వుండడం మంచిదని అనుకుంటూ బీరువా తాళాలు వెయ్యకుండా దగ్గరకి వేసింది. ఒకవేళ బీరువాకి తాళాలు వేసినా అవేం వాళ్ళకి లెఖ్ఖా? తాళాలు బద్దలుకొట్టి మరీ దోచేస్తారు. అందుకని తాళాలు వెయ్యదు. బీరువా ఎలాగూ సేఫ్ కాదని, రెండు వెండికంచాలు, దేముడి వెండిసామాను, కొద్దిపాటి నగలు ఒక బేగులో పెట్టి, ఎవరికీ కనపడిన చోట పెట్టింది. బీరువాలో రోల్డుగోల్డు నగలుంచింది. చుట్టూ తలుపులన్నీ జాగ్రత్తగా వేసి, గది తలుపు బిడాయించి పడుకుంది. అప్పటికే ఆనంద్ గురక పెట్టి మంచి నిద్రలో వున్నాడు. వీడా నాకు సాయం వుండేది? అనుకుని నవ్వుకుంది.

మర్నాడు కాలింగ్ బెల్ మోగుతోంది. తమ్ముడున్నాడు కదా అని స్విచ్ ఆఫ్ చెయ్యలేదు. బాగా తెల్లగా తెల్లారిపోయింది. పనిమనిషి గంగమ్మ గావును అమ్మగారూ, అమ్మగారూ అని అరుస్తోంది. అది ఆంధ్రా పనమ్మాయి. అందుకే అమ్మగారూ అంటుంది. లేచి తలుపు తీద్దామని వెళ్ళేసరికి ఒక్కసారిగా కెవ్వున కేకేసింది విమల. ఆ కేక విని ఆనంద్ లేచి ' ఏమిటే అక్కా, ఏమైంది, అలా అరిచావు?' అనడిగాడు.

' చూడరా కిటికీ గ్రిల్ కోసేసి వుంది. అంటే రాత్రి దొంగలు పడ్డారు మనింట్లో కూడా.' కంగారుగా ఇల్లంతా చూసింది. తను దాచిన బ్యాగు భద్రంగానే వుంది. బీరువా తీసివుంది. రోల్డుగోల్డు నగలు, రెండు పట్టుచీరలు మాయం!!

' ఒరే తమ్ముడూ! ఏ దొంగలూ పడరు అన్నావు. చూడు, కిటికీ కోసేసారు. అయ్యో! కిటికీ దగ్గర కూడా పెసలు పొయ్యాల్సింది. గుమ్మం దగ్గరే పోసాను.' అంది విమల.

' అసలీ పెసలు పొయ్యడమేమిటే? అరటిపండు తొక్కలో, ఏ నూనో పోస్తే, దెబ్బకి పడినవాళ్ళు పైకి లేవరు.'

' ఆ ఆలోచనా వచ్చింది. ఆ అరటిపళ్ళన్నీ నేనెక్కడ తినను? ఐనా అరటిపండు తొక్కలమీద కాలేసి జారిపడితే, మళ్ళీ లేవరు. మూడు నెలలు బెడ్ మీదే. ఆ గోలంతా నేనెక్కడ భరించను? పడినవాడు లేచేలా వుండాలి. ఒకసారి మా అత్తగారికి అలాగే జరిగింది. అరటిపండు తొక్క మీద కాలేసి జారిపడి, కాలు విరిగి మూడు నెలలు మంచం మీదే వుంది. ఇంక ఆ చాకిరీ అంతా నేనే చెయ్యాల్సి వచ్చింది. ఇంక నూనె పోస్తే ఇల్లంతా కడుక్కు చావాలి. అదో చాకిరీయా నాకు?'

' అక్కా, నీ బుర్ర సూపరే! ఉపాయాల పుట్ట! '

' అమ్మగారూ! మీరు చాల అదృష్టవంతులండీ. నేను చేసే ఇంటికాడ సుందరమ్మ గారి ఇంటో దొంగలు పడి కత్తితో బెదిరించి, మెడలో వున్న నాలుగు తులాల సూత్రాల తాడు, నల్లపూసలు, చేతి నాలుగు జతల గాజులు పట్టుకు పొయ్యారండి. మొగుడ్ని, పెళ్ళాన్ని తాళ్ళతో కట్టేసి, మత్తుమందిచ్చి ఇంట్లో వున్నదంతా వూడ్చుకు పోనారండి ఆ దొంగసచ్చినోళ్ళు. ఎట్టయినా మీరు శానా ధైర్యవంతులండి. మీ సాహసానికి, మీ ఉపాయానికి మెచ్చుకోవాలండి. ఆ రెండు సీరలు, రోల్డుగోల్డు నగలు పోతే పోనాయి. మీరు క్షేమంగున్నారు. అదే సాలు.' అంటూ పనమ్మాయి విమలని తెగపొగిడేసి, పని చేసి వెళిపోయింది.

వెంటనే కార్పెంటర్ని పిలిచి కిటికీ పెట్టించింది. ఇక ఏ దొంగలూ పడరులే ఒకసారి పడ్డాక, పెసలు ఒలక పోయక్కర్లేదులే అనుకుంటూ తృప్తిగా పడుకుంది. మళ్ళీ తెల్లవారుజామున నాలుగింటికి కాలింగ్ బెల్ మోగింది. నిద్రలో వినిపించలేదు. తలుపు బడబడా చప్పుళ్ళు వినిపిస్తున్నాయి.

మళ్ళీ దొంగలొచ్చారేమోనని గురక పెట్టి నిద్ర పోతున్న తమ్ముడ్ని లేపింది.

ఆనంద్ ' నువ్వేం కంగారు పడకక్కా. వుండు, ఆ దొంగాడి భరతం పడతాను.' అంటూ బైట లైటేసాడు. ఆనంద్ తలుపు తీస్తుంటే, ' ఒరేయ్ జాగ్రత్త. అసలే నీ అన్ని వేళ్ళకీ ఉంగరాలున్నాయి. ఉంగరాలిమ్మని పొడిచి చంపేస్తాడేమో, ఉంగరాలు తీసేసి, అన్నట్టు ఆ మెళ్ళో గొలుసు తళతళ మెరుస్తూ కనిపిస్తోంది. అది కూడా తీసెయ్యి. ఆ.......ఇప్పుడు తలుపు తియ్యి.' అంది.

తలుపులు బాదేస్తున్నాడు. ' ఆనంద్! ఆనంద్! విమలా! తలుపు తియ్యండి.' అని అరుస్తున్నాడు.

' ఒరేయ్, మన పేర్లు కూడా తెలిసిపోయాయిరా ఆ దొంగసచ్చినోడికి. ఇదుగో కర్ర. తలుపు తీసి ఒక్కటెయ్యి. లేకపోతే నువ్వు తలుపు తియ్యి. లోపలికి రాగానే కర్రతో ఒక్కటేస్తాను.' అంది విమల.

ఆనంద్ తలుపు తీస్తుంటే గమ్మున తలుపు తోసుకుంటూ సూట్ కేసుతో లోపలికొచ్చిన శేఖరం తలమీద ఒక్కటేసింది. అదృష్టం బాగుండి ఆ కర్ర పక్కకి తగిలినందువల్ల శేఖరం బతికిపోయాడు.

' అక్కా! బావగారే! దొంగాడేమో అని భయపెట్టి నువ్వు అనవసరంగా భయపడ్డావు. ఏం బావా, వస్తున్నట్టు ఫోన్ చెయ్యక పోయావా?'

' ఎన్నిసార్లు చేసానో. కవరేజి ఏరియాలో లేదు అని వస్తోంది.'

ఆ మర్నాడు ఆనంద్ ఊరికెడుతూ, ' తల్లీ! నీకో నమస్కారం. నీ సాహసానికి జోహార్లు. మీ ఆయనొచ్చాడుగా? ఇక నే వెడతా. బావా! నువ్వెక్కడికెళ్ళినా ఈ సాహసవనితని కూడా తీసికెళ్ళు. ఎవరొచ్చినా దొంగాడనుకుని బుర్ర బద్దలుకొడుతుంది. ఇహ నే వస్తా. అన్నట్టు మీ ఇంటికి నేనెప్పుడన్నా వస్తే నా బుర్ర కూడా బద్దలు కొట్టకే అక్కా, పెళ్ళాం బిడ్డలున్నవాణ్ణి.' అంటూ ప్రయాణమయాడు సూట్ కేస్ తీసుకుని.

❖❖❖❖❖






❖❖❖❖❖

# తన్నులబాబా

శ్రీ పెయ్యేటి రంగారావు

సుందరికి చాలా గాబరాగా వుంది. ఆమె ఏడేళ్ళ కూతురు మోరీలుకి జ్వరం వచ్చి తగ్గటల్లేదు. మొదట్లో ఏదో మామూలు జ్వరమే అయి వుంటుందన్న ఉద్దేశ్యంతో సుందరే స్వంత వైద్యం చేసింది. ఆయుర్వేదం మాత్రలు, అవి పని చెయ్యలేదని హోమియో మాత్రలు, వాటికీ వెంటనే గుణం కనిపించలేదని ఇంగ్లీషు టాబ్లెట్లు దట్టించింది. ఐనా మోరీలుకి జ్వరం తగ్గలేదు. ఇంక లాభం లేదని పెద్దాసుపత్రికి తీసికెళ్ళాలని నిశ్చయించుకుంది.

ఇన్నాళ్ళుగా జ్వరం తగ్గకపోవడం సుందరికి ఆందోళన కలిగిస్తోంది. స్నానం చేసి సాయిబాబా దగ్గర దీపం వెలిగించి లెంపలు వేసుకుని మొక్కుకుంది.

' బాబా! మోరీలు, కాదు కాదు, మొహరీలుకి ఈ సాయంత్రానికల్లా జ్వరం తగ్గిపోతే షిర్డీ వచ్చి నీ దర్శనం చేసుకుంటాను బాబా!'

సుందరికి నిన్నటినించీ సాయిబాబా మీద ఎంతో భక్తి కుదిరింది. దానికి కారణం, ఆమె తెప్పించే ' ఆంధ్రవాణి ' వారపత్రికలో సాయిబాబా యొక్క అద్భుతమైన మహిమల గురించిన సమగ్రమైన వ్యాసం ఆమె ఆసక్తిగా చదివింది.

సుందరి ఇంట్లో శివుడి ఫొటోలు మచ్చుకైనా కనిపించవు. దానిక్కారణం, ఆవిడకు జీవితంలో తగిలిన పెద్ద ఎదురుదెబ్బ. రెండేళ్ళక్రితం ఆమె భర్త ఈశ్వరరావు తన తోటి ఉద్యోగస్తులతో కలిసి చిన్న కారు మాట్లాడుకొని శివరాత్రికి శ్రీశైలం వెళ్ళాడు. అక్కడ మల్లికార్జునుడి దర్శనం చేసుకుని తిరిగి వస్తూంటే వాళ్ళ కారుని టిప్పర్ ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో ఈశ్వరరావు మరణించాడు. అప్పటినించి శివుడి మీద ఆవిడకున్న భక్తి ఆవిరైపోయింది.

సుందరి భక్తిగా సాయిబాబాకి మొక్కుకుని, మోరీలుని తీసుకుని ఆటోలో పెద్దాసుపత్రికి తీసికెళ్ళింది. డాక్టరు మోరీలుని పరీక్షించి టాబ్లెట్లు రాసి ఇచ్చాడు.

' ముందు అమ్మాయికి నేను రాసిన ఈ పరీక్షలన్నీ ఇక్కడ డయాగ్నోస్టిక్ సెంటర్లో జరిపించండి. రేపు టెస్టు రిపోర్టులు వచ్చాక అప్పుడు ట్రీట్ మెంట్ మొదలెడతాను. అందాకా ఈ టాబ్లెట్లు వాడండి. అవసరమైతే ఆస్పత్రిలో జాయిను చెయ్యాల్సివుంటుంది. దానికి సిద్ధపడి రేపు రండి.'

' డాక్టరుగారూ! అసలు అమ్మాయికి వచ్చిన వ్యాధి ఏమిటండీ/'

' అది తెలుసుకోడానికే కదమ్మా, టెస్టులు చేయించమన్నది? రిపోర్టులు వచ్చేదాకా ఏమీ చెప్పలేను.'

' ఏమిటో! శాస్త్రం అభివృద్ధి చెందింది అంటారు. ఇదివరకు నా చిన్నతనంలో ఆయుర్వేదం డాక్టరు కొండలరావు గారు చెయ్యి పట్టుకుని, నాడి చూసి రోగాన్ని ఠక్కున కనిపెట్టేసేవారు. ఆయనకి వంశపారంపర్య వృత్తే గాని, ఏ ఆయుర్వేద కళాశాలలోను చదువుకోలేదు. ఐనా, అప్పుడు ఆయుర్వేద కళాశాలలు వున్నట్టు కూడా లేదు.

ఇక ఎం.బి.బి.ఎస్. చదువుకున్న డాక్టర్లంటే చాలా పేరుండేది. వాళ్ళు రకరకాల, రంగు రంగుల అరకులిచ్చి, రోగాలు ఇట్టే నయం చేసేవారు. రోగులకి ఇబ్బంది కలిగించకుండా ఇళ్ళకి కూడా వచ్చేవారు.

ఇప్పుడు స్పెషలిస్టులొచ్చారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రులు వచ్చేసాయి. కాని స్పెషలిస్టులు రకరకాల పరీక్షలు చేయించి, రిపోర్టులు చూస్తే తప్ప రోగనిర్ధారణ చెయ్యరు. చిటికెనవేలు వాచిందన్నా ఆస్పత్రిలో జాయినవమంటారు. ఇదివరకు జ్వరం వస్తే అణా పెట్టి అనాసిన్ మాత్ర వేసుకుంటే తగ్గిపోయేది. ఇప్పుడు ఖర్మకాలి జ్వరం

వస్తే, కార్పొరేట్ ఆస్పత్రిలో జాయినయ్యి, ఏభైవేల నించి లక్షరూపాయలు ఖర్చుపెట్టడమే గాని, రోగం పూర్తిగా నయమవడం మాత్రం వుండదు.'

సుందరి బాధగా ఆలోచిస్తూ మోరీలుని తీసుకుని ఆటోలో ఇంటికొచ్చేసింది.

సుందరి ఎంతో భక్తిగా పొద్దున్న సాయిబాబాకి దణ్ణం పెట్టుకుంది. కాని సాయంత్రానికి మోరీలు జ్వరం తగ్గలేదు. మందులు వేసినా, సాయిబాబాకి దణ్ణం పెట్టుకున్నా జ్వరం తగ్గకపోయేసరికి సుందరిలో ఆందోళన పెరిగింది. ఆ రాత్రంతా సాయిబాబాని ప్రార్ధిస్తూనే గడిపింది. పొద్దుటికి కూడా మోరీలుకి జ్వరం తగ్గలేదు.

పొద్దున్న పనిమనిషి రత్తాలు వచ్చి ఇల్లు వూడుస్తూ సుందరిని అడిగింది, ' అమ్మా! నిన్న డాకటేరేమన్నాడమ్మా? మందులిచ్చినాడా?'

' ఇచ్చాడే రత్తాలూ. టైము ప్రకారం ఆయనిచ్చిన టాబ్లెట్లన్నీ వేసాను. కాని మోరీలుకి జ్వరం ఇంకా తగ్గలేదే. డాక్టరు చాలా టెస్టులు కూడా రాసాడు. అవన్నీ చేయించాను. ఇవాళ రిపోర్టులు వస్తాయి. అవి చూసి, అవసరమైతే ఆస్పత్రిలో జాయిను చేయాలన్నాడు. నాకు చాలా గాబరాగా వుందే.'

' అయ్యో అమ్మా1' ఈపాటి జొరానికే అంత దిగాలు పడతారేటమ్మా? ఏం ఫరవానేదు. అమ్మాయిగారికి తప్పకుండ తగ్గిపోతాది.'

' రత్తాలూ! ఎంత చల్లగా మాట్లాడావే! నీ నోటివాక్కు ఫలించి, అమ్మాయికి ఇవాళ సాయంత్రానికల్లా జ్వరం తగ్గిపోతే నీకు ఇరవై రూపాయలు ఇనాంగా ఇస్తానే.'

' ఎంత మాటన్నారు తల్లీ? డబ్బు శాశ్వతమేటమ్మా? పిల్లకి జొరం తగ్గితే అదే పదేలు.'

' నీ కడుపు చల్లగా ఎంత మంచి మాటన్నావే! నాకా వెనక ఎవరి ఆసరా లేదు. ఏం చేయాలో కూడా పాలు పోవటల్లేదే. నిన్న సాయిబాబాకి మొక్కుకున్నాను కూడా. సాయంత్రానికల్లా పిల్లదానికి నెమ్మళిస్తే, షిరిడీ వచ్చి నీ దర్శనం చేసుకుంటాను బాబా అని. ఐనా పిల్లకి జ్వరం తగ్గలేదే.'

' అమ్మా, నేనో మాట ఔబుతా. ఇనుకుంటారా?'

' చెప్పవే ఆలస్యం చెయ్యక.'

' ఇక్కడికి రొండు వీదులవతల దరగా వుందమ్మగోరూ. మా చంటిదానికి పేనం బాగా నేకపోతే దరగాకి పోయి మిఠాయి చదివించి వచ్చాను. వెంటనే రొండో రోజుకి అమ్మాయి సుబ్బరంగా లేచి గంతులేసిందమ్మా.'

' నిజమా?'

' అవునమ్మగోరూ. నా మాటిని మీరు నాతో ఈ పూట దరగాకి రండి. మాపటేల కల్లా అమ్మాయిగోరు లేచి తిరక్కపోతే నెను చెవి తెగ్గోయించుకుంటానండి.'

' ఐతే పదవే. కాని మరి అమ్మాయిని ఇంటో వుంచే రమ్మంటావా?'

' ఏం పరవానేదమ్మగోరు. ఎంత? అరగంటలో తిరిగి వచ్చెయ్యమూ? అందాకా కావాలంటే మా సెల్లిని అమ్మాయిగోరికి సాయంగా వుండమంటానమ్మా.'

' సరేనే, ఐతే నువ్వెళ్ళి మీ చెల్లాయిని తీసుకురా. ఈ లోపున నేను స్నానం చేసి రెడీగా వుంటాను.'

' అట్టాగేనమ్మగోరూ.'

సుందరి శ్రద్ధగా స్నానం చేసి రత్తాలుని తీసుకుని దరగాకి వెళ్ళి మిఠాయి ఇచ్చి మొక్కుకుంది, ' దేముడా1 మా అమ్మాయి మోరీలు, కాదు కాదు, దాని పేరు మొహరీలు, దానికి ఈ సాయంత్రానికల్లా జ్వరం పూర్తిగా తగ్గిపోతే, పది శుక్రవారాలు నీ దరగాకి వచ్చి, మిఠాయి ఇచ్చుకుంటాను.'

సాయంత్రమవుతోంది. మోరీలు జ్వరం ఇంకా తగ్గుముఖం పట్టలేదు. దరగాలో మొక్కుకున్నా ఇంకా మోరీలు జ్వరం తగ్గలేదే అనుకుంది.

ఆ సాయంత్రం మోరీలుని ఆటోలో ఎక్కించుకుని మళ్ళీ ఆస్పత్రికి వెళ్ళింది సుందరి. డాక్టరుగారు చలా బిజీగా వున్నారు. నర్సు వాళ్ళిద్దర్నీ హాల్లో కూర్చోమంది. సుందరి మోరీలు నుదురు మీద చెయ్యి పెట్టి చూసింది. చాలా వేడిగా వుంది. సుందరికి గాబరా ఎక్కువయింది. కళ్ళలోంచి కన్నీళ్ళు ఉబికి వస్తోంటే రుమాలుతో తుడుచుకుంది. నర్సు, ఆమె పేరు మేరీ, సుందరి ఏడుస్తుండడం చూసి దగ్గరకొచ్చింది.

' గాబరా పడకండమ్మా. ఆ ఏసుప్రభువు చాలా కరుణామయుడు. మీ బిడ్డని చల్లగా చూస్తాడు. ఈ ఆసుపత్రి కాంపౌండు లోనే చర్చి వుంది. నేను మీ బిడ్డ ఆరోగ్యం కోసం ఇవాళ ప్రార్థనలు చేస్తాను.'

సుందరికి ఆమె మాటలు కాస్త ఊరటనిచ్చాయి. మనసులో ప్రార్థించుకుంది. ' ఏసుప్రభూ! నా బిడ్డకి ఈ సాయంత్రానికల్లా తగ్గిపోతే పది ఆదివారాలు చర్చికొచ్చి నీ ప్రార్థనలు చేస్తాను.'

ఇంతలో డాక్టరుగారు లోనికి పిలిచాడు. సుందరి మోరీలుని తీసుకుని ఆదుర్దాగా లోనికి వెళ్ళింది. డాక్టరుగా రు అప్పటికే మోరీలు తాలూకు రిపోర్టులు చూస్తున్నాడు. సుందరిని చూసి అన్నాడు, ' రండమ్మా. ఇప్పుడే మీ అమ్మాయి రిపోర్టులు చూస్తున్నాను. పరీక్షల్లో టైఫాయిడ్ కి నెగెటివ్ రిపోర్టు వచ్చింది. అల్లాగని టైఫాయిడ్ కాదని ఖచ్చితంగా నిర్ధారణ చెయ్యలేం. మలేరియా కూడా కాదని అనిపిస్తోంది. డెంగ్యూఫీవర్ అనిపిస్తోందమ్మా. చాలా జాగ్రత్తగా వుండాలి. అమ్మాయిని ఇరవైనాలుగ్గంటలూ కనిపెట్టుకుని వుండాలి. అంతేకాదు, అమ్మాయి చాలా నీరసంగా వుంది. సెలైన్ కూడా ఎక్కించాలి. మీరు అశ్రద్ధ చెయ్యకుండా వెంటనే హాస్పటల్ లో జాయిన్ చేసేయండి. నర్సులు ఇరవైనాలుగ్గంటలూ చూసుకుంటూ టైము ప్రకారం ఇంజక్షన్లు, టాబ్లెట్లు ఇస్తూవుంటారు.'

సుందరికి ఏడుపు వచ్చేసింది. వెక్కుతూ అడిగింది, ' ఫరవాలేదంటారా డాక్టరుగారూ?'

' అయ్యో, అదేమిటమ్మా? చిన్నపిల్లలా అంత గాబరా పడతారూ? మేమంతా లేమా? అమ్మాయికి తప్పకుండా నయమవుతుంది.' అని మళ్ళీ నర్సు కేసి తిరిగి, ' ఈ పాపకి వెంటనే బెడ్ అలాట్ చేసి సెలైన్ పెట్టండి. పది నిముషాల్లో నేను వచ్చి ట్రీట్ మెంట్ మొదలెడతాను.' అని మళ్ళీ సుందరితో అన్నాడు, ' వెళ్ళండమ్మా. మీరు అమ్మాయి దగ్గర వుండండి. ఏం పరవాలేదు. అంతా నేను చూసుకుంటాను. ఈలోగా కవుంటార్లో ఐదువేలు అడ్వాన్సు కట్టి రండి.'

' అలాగేనండి.'

మోరీలుతో పాటు సుందరి కూడా ఆస్పత్రిలో వుండిపోయింది. మోరీలు బెడ్ మీదకి చేరగానే ఆమెకి సెలైన్ ఎక్కించడం మొదలుపెట్టారు. డాక్టరుగారు వచ్చి కేస్ షీట్ లో ఇవ్వవలసిన ట్రీట్ మెంట్ గురించి రాసారు. ఆ ప్రకారం నర్సులు అరగంటకోసారి మోరీలుకి ఇంజక్షన్లు ఇవ్వడం, బి.పి. చెక్ చేయడంలాంటివన్నీ యాంత్రికంగా చేసేస్తున్నారు.

ఆ సాయంత్రానికి కూడ మోరీలుకి జ్వరం తగ్గలేదు. అ మర్నాడు కూడా తగ్గలేదు. ఆ మూడోరోజు కూడా తగ్గలేదు. డెంగ్యూ ప్రాణాంతకమైన వ్యాధి అని పేపర్లలో చదివింది. సుందరి మనసు మనసులో లేదు.

' ప్రభూ, వేంకకటేశా! మోరీలుకి వెంటనే జ్వరం తగ్గిపోతే నీ కొండకి నడిచివచ్చి తలనీలాలు సమర్పించుకుంటాను స్వామీ!' అని మనసులో మొక్కుకుంది. ఐనా మోరీలు జ్వరం తగ్గుముఖం పట్టలేదు. ఆ రాత్రి సుందరి గాబరాగా పక్క ఊర్లో వున్న తన తమ్ముడికి ఫోను చేసి చెప్పింది, ' ఒరేయి తమ్ముడూ! మోరీలుకి ఐదు రోజుల్నించీ జ్వరంరా. ఆస్పత్రిలో జాయిన్ చేసాను. డాక్టరుగారు డెంగ్యూ అంటున్నారు. నాకేం పాలు పోవటల్లేదురా. ఏమనుకోకుండా ఒక్కసారి రారా.'

ఆమె తమ్ముడు అన్నాడు, ' అలాగే అక్కా. నువ్వేం కంగారు పడకు. రేపు ఫస్ట్ బస్ లో వచ్చేస్తాను.'

మోరీలుని జాయిన్ చేసిన మర్నాడు ఆమె పక్క బెడ్ మీద ఒక కుర్రాడిని తీసుకువచ్చి పడుకోబెట్టారు. ఆ కుర్రాడి తల్లి

వాడి పక్కనే కూర్చుని వాడికి సపర్యలు చేస్తోంది. ఆ కుర్రాడికి జాయిన్ అయిన రెండో రోజునే నిమ్మళించింది. ఇంక ఇంటికి తీసుకుపోవచ్చని చెప్పారు. సుందరి ఆశ్చర్యపోయింది. మోరీలు కన్నా తరవాత జాయిన్ అయ్యాడు. రెండో రోజుకే తగ్గిపోయి ఇంటికి వెళిపోతున్నాడు. కాని తన రాతే ఇలా వుంది అనుకుంటూ నిట్టూర్చింది. ఆ కుర్రాడి తల్లి సుందరి దగ్గిరకి వచ్చి, ' అమ్మాయికెలా వుందమ్మా?' అని అడిగింది.

సుందరి కళ్ళనీళ్ళతో చెప్పింది, ' ఏం చెప్పమంటావమ్మా? ఇప్పటికి వారం రోజుల్నించీ పిల్ల నలిగిపోతోంది. జ్వరం ఏం తగ్గటల్లేదు.'

' డాక్టరుగారేమంటున్నారమ్మా?'

' డాక్టర్లేమంటారమ్మా? 'ఏం ఫరవాలేదు, తగ్గిపోతుంది, కాదా అంటే కొంచెం టైము పడుతుంది, గాబరా పడితే ఎల్లాగు?' అంటారు. నాకేం పాలు పోకుండా వుందమ్మా.'

' అయ్యో, అల్లాగా అమ్మా? మా అబ్బాయికి జ్వరం వస్తే, నిన్న సాయంత్రం ఇక్కడికి దగ్గర్లోనే తన్నులబాబా వున్నారు. ఆయన చాలా మహిమ గలవారు. ఆయన దగ్గిరకెళ్ళి అబ్బాయి పేరు చెప్పి, ఐదువేలు దక్షిణగా డబ్బు కట్టి, ఆయన చేత నాలుగు తన్నులు తిని వచ్చాను. చూసావమ్మా? ఒక్కరోజులో అబ్బాయికి నయమైపోయింది.'

సుందరి ఆత్రంగా అడిగింది, ' ఆయన ఎక్కడుంటారమ్మా?'

ఆవిడ వివరాలన్నీ చెప్పింది. సుందరి మరి ఆలస్యం చెయ్యకుండా మోరీలుని చూస్తూండమని నర్సులకి అప్పజెప్పి ఉరుకులు పరుగుల మీద ఆ బాబా దగ్గిరకెళ్ళింది.

అక్కడ జనం కిటకిటలాడుతున్నారు. తన్నులబాబా ఒక సింహాసనం మీద కూచుని వున్నాడు. ఒక్కొక్కరే క్యూలో ఆయన దగ్గరకు వెడుతున్నారు. ఆయన వాళ్ళని వివరాలేమీ అడక్కుండా వీపు మీద నాలుగైదు సార్లు తంతున్నాడు. వాళ్ళు తన్నులు తిని ఆయన పాదాలకు మొక్కుతున్నారు. ఆయన వాళ్ళకి విభూతి బొట్టు పెట్టి పంపిస్తున్నాడు.

సుందరి అక్కడ డబ్బు చెల్లించి, తను కూడా క్యూలో నించుని మోరీలు పేరు మీద ఆయన చేత నాలుగు తన్నులు తిని, విభూతి పెట్టించుకుని ఆస్పత్రికి తిరిగి వచ్చింది. ఆశ్చర్యం! మోరీలు జ్వరం తగ్గుముఖం పట్టింది. సుందరి బాబాని మనసులో తలుచుకుని శ్రద్ధగా దణ్ణం పెట్టుకుంది. హు! ఏ దేముడూ నయం చెయ్యలేని వ్యాధి ఆ బాబా క్షణంలో నయం చేసాడు. ' తన్నులబాబా! మోరీలుని డిశ్చార్జి చేసాక మళ్ళీ నీ దగ్గిరకి వచ్చి మోరీలుకి కూడా తన్నులు తినిపిస్తాను బాబా!'

ఆ మర్నాడు మోరీలుని డిశ్చార్జి చేసారు. మోరీలుని తీసుకుని ఇంటికి చేరుకుంది సుందరి. అప్పుడే ఆమె తమ్ముడు వంశీ ఆటో దిగుతున్నాడు.

వంశీని చూడగానే సుందరి మొహం ఒక్కసారిగా వెలిగిపోయింది. ' రారా తమ్ముడూ! నిన్న ఒక అద్భుతం జరిగింది. దాంతో మోరీలు జ్వరం దెబ్బకి తగ్గిపోయింది. నీకన్నీ వివరంగా చెబుతా. ముందు లోపలికి పద.'

సుందరి కాఫీ చేసి, ఒక కప్పు వంశీకిచ్చి, మరో కప్పు తను తీసుకుంది. ఇద్దరూ కాఫీ తాగుతుండగా మోరీలుకి జ్వరం రావడం దగ్గిర్నుంచీ, తను చేసిన వైద్యం, తను మొక్కిన మొక్కులు, అవి పని చెయ్యకపోవడం, అన్నీ వివరంగా చెప్పింది. ఆఖరున తన్నులబాబా మహత్యం గురించి వివరంగా చెప్పింది.

వంశీ దీర్ఘంగా నిట్టూర్చాడు.

సుందరి వంశీ మొహంలోకి దీక్షగా చూస్తూ అంది, ' నాకు తెలుసురా. నువ్విలాంటివేవీ నమ్మవని. కాని నాకు ప్రత్యక్షంగా అనుభవమైన దాన్ని కూడా నువ్వు నమ్మకపోతే ఇంకేం చెప్పను?'

' అక్కా! మోరీలుకి జ్వరం పూర్తిగా తగ్గిపోయింది. చాలా సంతోషం. ఐతే, నేను నీకు ఒక కథ చెబుతాను. ఏమనుకోకుండా పూర్తిగా విను. ఒక ఆసామీకి ఒక సాధువు కనిపించి, ' నాయనా! నువ్వు శివాలయం ఎదర వున్న చెరువులో స్నానం చేసి శ్రద్ధగా బిందెతో నీళ్ళు నింపుకుని శివుడికి అభిషేకం చెయ్యి. అలా వందసార్లు చేసినట్లయితే నీకు శివానుగ్రహం లభిస్తుంది.' అని చెప్పాడు.

ఆ ఆసామి ఆ సాధువు చెప్పినట్లే శ్రద్ధగా చెరువులోంచి నీళ్ళు బిందెతో మోసుకు వెళ్ళి శివుడికి అభిషేకం చెయ్యసాగాడు. అల్లా వంద బిందెల నీళ్ళతో అభిషేకం చేసినా ఏమీ మహత్యం జరగలేదు. ఆ శివుడి దర్శనం కలగలేదు. ఆ ఆసామీకి ఆ సాధువు మీద, శివుడి మీద చెప్పలేనంత కోపం వచ్చింది ' ఛీ, వాడొక దొంగ సాధువు. ఈ శివుడు అంతకన్నా మాయగాడు. రాక్షసులైన భస్మాసురుడికి, రావణాసురుడికి వాళ్ళ స్తోత్రాలకి, తపస్సులకి ఉబ్బిపోయి అడ్డమైన వరాలూ ఇచ్చేసాడు. కాని నేను ఇంత నిష్టగా అభిషేకం చేస్తే నన్నసలు పట్టించుకోలేదు. ఛీ! శివా1 ఇవాళ్టినించీ నేను నిన్ను తలవను గాక తలవను.' అనుకున్నాడు. ఇంతలో అతడికి పెద్ద నవ్వు వినిపించింది. ఏమిటా అని అటూ ఇటూ చూసాడు. శివలింగం నించి అతడికి మాటలు వినిపించాయి.

' ఓయి అమాయకుడా! నీ తప్పులకి నన్ను బాధ్యుడిని చేస్తున్నావా? నువ్వు లెక్క తప్పు పెట్టావు. నువ్వు తొంభైతొమ్మిది బిందెలే అభిషేకం చేసావు. మరొక్క బిందె నీళ్ళు అభిషేకించి వుంటే నేను నీకు ప్రత్యక్షమై వుండే వాడిని. ఇప్పుడు నువ్వు నామీద నమ్మకం కూడా పోగొట్టుకుని ఇంకా మరిన్ని మెట్లు కిందికి జారిపోయావు.'

సుందరికి కోపమొచ్చింది. ' అంటే ఏమిట్రా తమ్ముడూ నువ్వనేది? నేను భక్తి శ్రద్ధలతో దేవుడిని ప్రార్థించలేదంటావా?'

' ముమ్మాటికీ అంతే అక్కా. కాసేపు సాయిబాబాని ప్రార్థించావు. ఇన్ స్టెంట్ ఫుడ్ లాగా, ఇన్ స్టెంట్ కాఫీ లాగా దేవుడు కూడా క్షణాల్లో ప్రత్యక్షమై మహిమలు చూపించాలని అత్యాశ చూపించావు. మహిమ కనబడలేదని, అల్లాకి మిఠాయిలు నైవేద్యం పెట్టావు. ఆయన కూడా కరుణించలేదని ఏసుక్రీస్తుని ప్రార్థించావు. ఆయన కూడా నీ మొరాలకించలేదని వేంకటేశ్వర స్వామికి మొక్కేసావు. ఆయన కూడా నిన్ను పట్టించుకోలేదని తన్నులబాబాని ఆశ్రయించావు. కాని ఒక్క విషయం చెప్పనా అక్కా? ఏ దేవుడూ మన ప్రారబ్ధాన్ని తప్పించడు. మన పురాకృత పుణ్య పాప ఫలితాలని మనం, మళ్ళీ చెబుతున్నాను, మనం మాత్రమే అనుభవించి తీరాలి. అంతేకాని ఆ ఫలితాలని దేవుడు కూడా తారుమారు చెయ్యడు. ఇంకో వాస్తవమేమిటంటే, రోగం వస్తే దేవుడూ! తగ్గించమని ప్రార్థనలు చేస్తూ కూచోడం కాదు, సరైన వైద్యం చేయించుకోవాలి. నువ్వు మోరీలుకి సరైన వైద్యమే చేయించావు. ఐతే ఎంత మందులు వాడుతున్నా, రోగతీవ్రతని బట్టి నిమ్మళించడం కూడా వుంటుంది. అంతేకాని మందు వేసుకున్న అరనిముషంలో గుణం కనిపించాలని అనుకోకూడదు. ఆయనిచ్చిన మందులు పనిచేసాయి కనుకనే మోరీలుకి నయమైంది. అంతేగాని తన్నులబాబా నిన్ను తన్నడం వల్ల కాదక్కా. తుంటిమీద కొడితే పళ్ళు రాలాయన్నట్లు, అసలు తన్నులు నువ్వు తింటే మోరీలుకి ఎలా నయమవుతుందక్కా?'

సుందరి అయోమయంగా అంది, ' అంతేనంటావురా తమ్ముడూ/'

' ముమ్మాటికీ అంతే అక్కా. భగవంతుడు లేడని నేను అనటం లేదు. కాని మానవ ప్రయత్నం చెయ్యకుండా, హోరుగాలిలో దీపం పెట్టి, ' దేవుడా! నీదే భారం.' అనకూడదు. చెట్టునున్న కాయ మన చేతుల్లోకి రావాలంటే, అది పూర్తిగా మగ్గిన తర్వాతనే నేల రాలుతుంది. ఒక బిడ్డ ఈ భూమి మీదకు రావాలంటే, ఒక ఇల్లాలు నవమాసాలు ఆ బిడ్డను మోసి, దారుణమైన ప్రసవ వేదనను అనుభవించి తీరాలి. అంతేగాని చెట్టున పిందె రాగానే, ' దేవుడా1 వెంటనే ఆ పిందె పండుగా మారి నా చేతుల్లో పడాలి అని ప్రార్థనలు చేసేస్తే ఎలా అక్కా? సాధకులు అమాయకులయ్యే హిమలయాలలో ఏళ్ళతరబడి తపస్సు చేస్తూ వుంటారా అక్కా? జీవుడు కొన్ని జన్మల సాధన అనంతరం మాత్రమే మోక్షానికి అర్హత సంపాదించుకుంటాడు. ఈ తత్వం అర్థం చేసుకోకుండా, అన్నీ క్షణాల్లో జరిగిపోవాలని, మనం కోరుకున్నవన్నీ కనురెప్ప

మూసి తెరిచేలోగా జరిగిపోవాలనీ ఆశపడితే ఎలా అక్కా? అల్లా ఆశపడి, అవి జరగక పోతే, దేవుడు లేడని, అసలు సైన్సు వల్లే ఈ ప్రపంచం, ఈ పంచభూతాలు పుట్టాయని వితండవాదం చేస్తే ఎల్లా అక్కా?

సుందరి ఆలోచిస్తూ వుండిపోయింది.

❖❖❖❖❖

## సిడ్నీలో వివిడ్ కాంతులు

సేకరణ: విజయ గొల్లపూడి



సిడ్నీలో జరిగే Vivid Lights and music వార్షిక ఉత్సవం వివిడ్ సిడ్నీ. ఇందులో స్థానిక మరియు అంతర్జాతీయ సంగీత కళాకారులచే ప్రదర్శనలు, ప్రదర్శనల ఫోరమ్ మరియు ప్రముఖ కళాకారులతో చర్చలు జరుగుతాయి.

ఈ శీతాకాలపు సంఘటన మే మరియు జూన్ లో మూడు వారాల వ్యవధిలో జరుగుతుంది, 2018 వ సంవత్సరం 25 మే నుంచి 16 జూన్ వరకు 2018 న నిర్వహించబడుతుంది. వివిడ్ సిడ్నీ కేంద్రంగా ఉంది, ఇది పలు శిల్పాలను మరియు అనేక భవనాలను మార్చివేసే కాంతి శిల్పాలు, మల్టీమీడియా ఇంటరాక్టివ్ పని మరియు నిర్మాణ ప్రణాళికలు సిడ్నీ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ Sydney CBDలో మరియు చుట్టూ ఉన్న ఒపెరా హౌస్ Opera Hourse మరియు Darling Harbour Bridge వంటి ప్రదేశాలు Sydney Vivid lights కు కాన్వాస్ గా ఉన్నాయి (for outdoor night time canvas of art).

లైవ్ డిజైనర్ Mary-Anne Kyriakou ఎనర్జీ సామర్ధ్యం కోసం (energy efficiency) 2009 లో స్మార్ట్ లైట్ ఫెస్టివల్ Brian Eno వివిడ్ ప్రారంభించాడు. మరియు లైటింగ్ డిజైనర్ బ్రూస్ రామస్ Bruce Ramus సహకారంతో, ఒపెరా హౌస్ యొక్క రెండు వైపులా లైట్ project చేసారు.

2017 లో, వివిడ్ సిడ్నీ రికార్డును 2.33 మిలియన్ల మందికి ఆకర్షించింది మరియు NSW సందర్శకుల ఆర్థికవ్యవస్థలో $ 143 మిలియన్లకు పైగా ఇంజెక్ట్ చేసింది.

https://www.vividsydney.com

❖❖❖❖❖




www.avivaults.com.au




తెలుగు అసోసియేషన్ సిడ్నీ



# ప్రమాదంగా మారుతున్న "ఫబ్బింగ్" సంస్కృతి (తనకే తానూ తనలో తానూ)

## సెల్లోలంతో కల్లోలం (Say no to Phubbing Culture)



అమరనాథ్ జగర్లపూడి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ - 9849545257

"మానవ సంబంధాల నడుమ పెరుగుతున్న అంతరాలను నాలుగు దశాబ్దాల క్రితం మొబైల్ ఫోన్ సృష్టి కర్త మార్టిన్ కూపర్ ఊహించి ఉండడు. దాని పర్యవసానమే Oxford Dictionary లో ఇటీవల Phubbing అనే పదం వచ్చి చేరింది.దీనర్థం పరిసరాలతో పని లేని విధంగా అతిగా మొబైల్ ఫోన్స్ లేదా ఇతర సెట్స్ లో మునిగి పోవటం మరీ ముఖ్యాతి ముఖ్యంగా అరచేతిలో ఆటంబాంబు లా మొబైల్ ఫోన్స్" అనేది సుస్పష్టం!



మానవ జీవనశైలి రోజు రోజుకి మారిపోతోంది! మనిషి ఊహలను కూడా దాటి నేటి సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది! ఇది కేవలం ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో పరిమితం కావటంలేదు దాదాపు ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి! నయా సాంకేతిక పరిజ్ఞానంలో సాధించిన విజయాలెన్నో ఉండచ్చు కానీ అంతకంటే కూడా భయాందోళనలు,మానసిక సమతూల్యతల్లో మార్పులు మనిషికి మనిషికి మధ్య దూరాలను పెంచుతున్నాయి. నిజంగా ఇది ఒక ప్రమాదకరమైన పరిణామం.అందులో భాగంగానే ఇటీవల కాలంలో దిన దినాభివృద్ధిగా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోంది ఈ ఫబ్బింగ్ సంస్కృతి (Phubbing Culture) మనిషికి మనిషికి మధ్య ఉండాల్సిన మానవ సంబంధాలను ప్రమాదంలోకి నెట్టివేస్తూ మానసిక దూరాలను పెంచేస్తోంది. ఈ విష సంస్కృతి. మాటకు దగ్గరగా మనిషికి దూరంగా అడ్డూ ఆపూ లేకుండా సాగుతున్నదుష్ఫలితాల ప్రకంపనలు ప్రపంచంలో మానవ సంబంధాలకు విఘాతంగా మారుతున్నాయి. దీని పర్యావసానమే సామాజిక చిత్రపటంలో మానవ సంబంధాలలో యాంత్రికత ప్రవేశించి మనిషికి మనిషి అనే భరోసా మాయమై మనిషి మీద మనిషికింత మమకారం దూరమవుతోంది!

మన నిత్య జీవితంలో ఎక్కడైనా చూడండి రైళ్లు, బస్సులు,విమానాలు,లిఫ్ట్స్, హోటళ్లు,రోడ్లు లేదా నలుగురు కూడిన చోట సర్వసాధారణంగా మనకు కనిపించే దృశ్యాలు ఎవరికి వారే అన్నట్లుగా అవధులు లేని మొబైల్ లో మాటలే మాటలు లేదా నెట్ విహారాలు. తాము, తమ పరిసరాలు, తమ చుట్టుపక్కల వున్నవారు, తమ ముందర వున్నవారు, తమ కోసం వచ్చినవారు ఎవరితో సంబంధం లేదు మొబైల్ లో ఎవరో ఒకరితో మాటలే మాటలు. ఎవరి కోసం? ఎందుకోసం? తెచ్చి పెట్టుకుంటున్న ఈ వైఖరులు? పరిసర జ్ఞానంతో పని లేనివిధంగా ఇంటి నుండి బయట కాలు పెట్టటంతోనే మాటలు,

పాటలతో Earphones తో ప్రారంభమయ్యే జీవనశైలి తరువాత దశగా Computer ముందర పని సాగుతూ మధ్య మధ్యలో అరచేతిలో ఆటంబాంబు (సెల్ ఫోన్స్) మాటలతోనో, చాటింగ్స్ తోనో ఏమి తింటున్నామో ఎప్పుడు తింటున్నామో తెలియక తిరిగి Earphones తో ఇంటికి చేరి ఏకాంతంగా Cell Phones లేదా వెబ్ సైట్స్ వీక్షణాలతో రోజు పరిసమాప్తం అయిపోతోంది. ఇక్కడ మనిషెక్కడ! ఆలోచించే మనసెక్కడ! మాటెక్కడ? దాదాపుగా కొంత అతిశయోక్తి అయినా ఈనాటి జీవన చిత్రం ఇలాగే నడుస్తోంది!

వాస్తవంలో పరిసరాలతో కలిసి మెలగటం మన ముందు ఎవరు, మనతో ఎవరు అనే విచక్షణ అనేది అవసరం. మానవ సంబంధాల పటిష్టతకు ఇది ఎంతో అవసరం కూడా. ప్రపంచంతో సంబంధం లేని విధంగా మన మొబైల్ ఫోన్ వాడకాలు, నెట్ విహారాలు ఉండరాదు. మన ముందు ఇతరులు వున్నా, ఇతరులతో మనం వున్నా జరగాల్సినవి ముఖతహ్ సంభాషణలు. కానీ ఆ సమయాలలో మొబైల్ ఫోన్ మాటలు అంటే ఇతరులను అగౌరవ పరచటం, అవమానించటం లేదా మానసిక వ్యధకు గురిచేయటమే. ఇక్కడ ప్రతి ఒక్కరూ ఒక్క విషయం ఆలోచించాలి మనం ఎప్పుడైనా ఎక్కడికైనా వెళ్ళినప్పుడు ఇటువంటి పరిస్థితులు మనకే ఎదురైనపుడు మన మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది మనసు యెంత వ్యధ చెందుతుందో ఆలోచించండి! ఇటువంటి సంఘటనలు మానవ సంబంధాల పైనా కచ్చితంగా ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. కుటుంబ సభ్యులైనా,బంధువులైన,స్నేహితులైన ఇందుకు మినహాయింపుకాదు.

ఒక కుటుంబంలో నలుగురు ఉంటే ఎవరి ఫోన్ వారిదే ఎవరి మాటలు వారివే ఏవిటి ఈ పోకడలు! దీనికి సంబంధించి ఇటీవల ఒక జోక్ కూడా ప్రచారంలోకి వచ్చింది "వంట ముగించిన ఇంటి ఇల్లాలు కుటుంబ సభ్యులను భోజనానికి పిలిస్తే ఈవిడ మాట కూడా చెవికెక్కించుకోని విధంగా ఎవరి మొబైల్ ఫోన్ గొడవలో వారు నిమగ్నమైవున్నారు ఆవిడకు చిర్రెత్తుకు వచ్చి అందరికి వ్వాట్సాప్ లో మెసేజీలు పెడితేగాని వారు లేవలేదట భోజనానికి!" అంతలో వున్నాయ్ ప్రస్తుత ప్రవర్తనలు. ఇటువంటి పరిస్థితుల నుండి మార్పులు రావ్వాల్సిన అవసరం ఎంతయినా వుంది. ఇది పెద్దలనుండి పిల్లల వరకు ఎవ్వరికీ మినహాయింపు లేదు. మొబైల్ మాటలు తప్పులేదు కానీ అవి శృతిమించితేనే ప్రమాదం! ఎదుట మనుషులను వదలి ఎక్కడో దూరంగా వున్న వ్యక్తి లేదా వ్యక్తుల తో మాటలు అంత అవసరమా! ఇది నిజంగానే ఎదుట వ్యక్తులకు అగౌవరం, అవమానమే అందుకే ఇక్కడ విచక్షణతో వ్యవహరించాల్సిన అవసరం, మన మీద మనకు ఎంతైనా వుంది.

మరి ఈ ఫబ్బింగ్ సంస్కృతీకి వ్యతిరేకంగా మారవలసిన,మార్చవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత కూడా! మానవ సంబంధాల పరిపుష్టికి, జీవన విధానానికి ఇది ఒక పునాది అనేది భవిష్యత్ తరాలకు అవసరం. ఇదే సందర్భంలో ఈ తెచ్చిపెట్టుకున్న ఫబ్బింగ్ సంస్కృతి మనిషి శారీరక,మానసిక,సామాజిక మరియు కుటుంబ సంబంధ భాంధావ్యాలపై ఎటువంటి ప్రభావాలు చూపుతాయి! ఇప్పటివరకు ఏం జరిగింది? నియంత్రణ ఎలా జరగాలి? ఎప్పటికైనా ఎలా ఉండాలి? అనే అవగాహన కూడా మనకు అవసరమే! అందుకే అవి కూడా ఒకసారి పరిశీలిద్దాం!

**శారీరక సమస్యలు:** అదే పనిగా మొబైల్ ఫోన్ సంభాషణల వలన మెడ నొప్పి, భుజాల నొప్పి,వినికిడి సమస్యలు మరియు చేతి వ్రేళ్ళ జాయింట్ నొప్పులు సాధారణ రుగ్మతలుగా మారుతున్నాయ్!

**మానసిక సమస్యలు:** గంటలకొద్దీ మొబైల్ మాటల వల్ల మెదడు లోని న్యూరోట్రాన్సమీటర్స్ సమతూల్యత దెబ్బతినటం దీనివలన మానసిక చికాకులు, సంయమనం కోల్పోవటం, జ్ఞాపకశక్తిపై ప్రభావం, ఏ పని ముందు ఏపని తర్వాత అనే ప్రాధాన్యతలు లోపించటం, నిద్రలేమి లాంటి సమస్యలు.

**సామాజిక సమస్యలు:**మొబైల్ మాటల్లో అదేపనిగా మునిగి పోతే పరిసరాల జ్ఞానం కోల్పోవటం, మన మాటలు ఇతరులకు (కొందరైతే గట్టి గట్టిగా మాట్లాడుతుంటారు) ఇబ్బందిగా మారటం,ప్రమాదాల బారిన పడి ఆనందంగా సాగాల్సిన జీవితాన్ని కోల్పోవటం.

**కుటుంబ సమస్యలు:** ఒక కుటుంబంలో నలుగురుంటే నలుగురి మధ్య నాలుగు గోడలు, వీటి వలన మానవ సంబంధాలలో యాంత్రికత, మనిషి పట్ల మనిషికి ఉండాల్సిన గౌరవాలలో పొరపొచ్చాలు, ఏం మాట్లాడుతున్నారు? ఎవరితో మాటలనే అనుమానాలు, మొబైల్ మాటాలలో ఇతరులకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతా లోపాలవల్ల అవమానాలు, మానవ సంబంధాల మధ్య అంతరాలు పెరిగిపోవటం.

## ఇప్పటివరకు ఏం జరుగుతోంది?

- మనతో వున్నవారు లేదా మనకోసం వచ్చిన వారి విషయంలో మొబైల్ కాల్ రాగానే ఎక్కువ సేపు కాల్ లో మునిగి పోవటం తద్వారా అవతలి వారు అవమానానికి గురి కావటం.
- తనకు తానుగా లేదా తనలో తానుగా మాటల్లో మునిగి పోవటం పరిసరాల జ్ఞానం కోల్పోయి ఒక్కొక్కసారి ఎటు పోతున్నామో, ఎలా పోతున్నామో అనే విచక్షణ కోల్పోవటం.
- మొబైల్ మాటల్లో ఒక్కోసారి జరిగే సంభాషణలలో మన మీద మనం నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురి కావటం (ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు / రోడ్లు దాటే తప్పుడు).
- అవసర సంభాషణ కంటే అనవసర మాటలే ఎక్కువగా కొనసాగటం తద్వారా సమయ నష్టం పని వాయిదాలు కొని తెచ్చుకోవటం.
- అతి తక్కువ సమయంలో మన వద్దకు వచ్చి కలిసే వారితో కూడా మొబైల్ మాటలతో సమయం వృధా చేసుకోవటం.
- మొబైల్ ఫోన్స్ మరియు వాటికి సంబంధిత చ్చాట్స్, వ్యాట్సాప్స్, మెసేజెస్ పై అతిగా ఆత్రుత చూస్తూ మాటి మాటికి మొబైల్ లో మునిగి తేలటం.
- మనకంటూ గుర్తింపు కోసం అతిగా ఆరాటపడటం. లైక్స్ మరియు ఇతర మెస్సేజెస్ల కోసం తహ తహలాడి పోవటం అవి రాక పోతే నిరాశ నిస్పృహలతో వ్యధ చెందటం.
- వచ్చిన మెస్సేజెస్ వచ్చినట్లు గా ముందుగా నేనే ఏదో కొత్తగా పంపుతున్నానే భ్రమలో ఇతరులకు ఫార్వర్డ్ చేయటం పైన అమితంగా ఆసక్తి చూపటం (మీరు పంపే లాంటివే బోలెడు మంది పంపి ఉండచ్చు కూడా) పై విషయాలన్నీ ఏవో కొత్త విషయాలు కావు నిత్య జీవితంలో మన ముందున్న సజీవ దృశ్యాలే సుమా!

## ఎప్పటికైనా ఏం జరగాలి?

- మనతో మన ముందు ఇతరులు వున్నప్పుడు వారిని గౌరవిస్తూ మొబైల్ మాటలకు దూరంగా జరిగి వారితో ప్రత్యక్ష సంభాషణలు నెరుపుదాం!
- మనం ఇతరులతో మాట్లాడే సందర్భంలో తప్పనిసరిగా మాట్లాడవలసిన కాల్స్ అయితే మన ముందున్న వారికి క్షమార్పణలు చెపుతూ తక్కువ సమయంలో కాల్ పూర్తి చేద్దాం!
- మనకు సంబంధించిన మనుషులు మన ముందే ఉంటే సాధ్యమైనంత వరకు ఫోన్ ను సైలెంట్ లో పెడదాం!
- ప్రాముఖ్యత లేని ఏ కాల్స్ అయినా మన ముందున్న మనుషుల కన్నా ముఖ్యం కాదని తెలుసుకుందాం!
- ఎక్కువ సేపు మాట్లాడ వలసి వచ్చే కాల్స్ కు అవకాశాన్ని బట్టి వాయిదా వేయటం (పోస్ట్ ఫోన్ చేయటం) లేదా

ముందుగానే టైం షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవటం.

- మనల్ని కలుసుకోవటానికి వచ్చేవారు కూడా ఒక్కొక్కసారి మన పరిసరాలకు దగ్గర నించే మొబైల్ సంభాషణలు ప్రారంభిస్తారు. అటువంటి సందర్భంలో మనం అన్ని విషయాలు చక్కగా సవివరంగా కలుసుకొని, మాట్లాడుకుందామని వినయంగా చెప్పటం!
- కుటుంబసభ్యుల కలయికలలో ఏవైనా సందర్భాలలో మొబైల్ మాటలు మాట్లాడవలసి వస్తే ఇతరులకు ఇబ్బంది లేకుండా దూరంగా వెళ్లి అందులో మునిగి పోకుండా అవసరమైనంత వరకే మాట్లాడి తిరిగి వెనక్కి రావటం అనేది శ్రేయస్కరం.
- అత్యవసరమైన పరిస్థితులలో మినహా ఎప్పుడు ఎవరికి ఫోన్ చేయాలన్న అవతలి వారి వ్యాపకాలు, స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని మాటలు కలిపే ప్రయత్నం జరగాలి!
- అవధులు లేని మొబైల్ మాటల వలన ఒక్కొక్కసారి మనపై మనం నియంత్రణ కోల్పోయే ప్రమాదం వుంది. దీనివలన మనతో ఉన్న వారిలో మన గురించి యెంత అగౌరవమైన భావన కలుగుతుంది ఒక్కసారి దీనిగురించి ఆలోచించి జాగ్రత్త పడాలి.
- మన అనుకునే మనుషులతో సాధ్యమైనంత వరకు దగ్గరలో అయితే కనీసం వారానికి ఒక్కసారి అయినా ప్రత్యక్ష కలయికలలో తనివితీరా మాటలు సాగటం చాలా మంచి పరిణామం.

## ఎవరి ప్రమేయాలు ఎలా ఉండాలి?

ఇంటి పెద్దలు: ఒక మంచి మార్పు కుటుంబ వాతావరణం నుండే ప్రారంభం కావాలి. సామాజిక, సాంఘిక మార్పు చేర్పుల ప్రభావం కచ్చితంగా మనిషిపై ప్రగాఢమైన ముద్రలు వేస్తాయి. వీటిలోని మంచి చెడులను బేరీజు వేస్తూ పెద్దలు ముందుగా అడుగులు కదపాలి. ఆ అవగాహన, క్రమశిక్షణ పిల్లల్లో కలుగచేయాలి.

విద్యాలయాలు: నయా సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో నైతికవిలువలు, ప్రమాణాలకు సంబంధించిన అవగాహన, విచక్షణా విధానాలను విద్యాలయాల్లో ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు బోధించాలి.

ఉద్యోగ సంస్థల యాజమాన్యాలు: ప్రైవేట్ లేదా ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగుల బాధ్యతలు, నిర్వర్తించవలసిన విధానాల గురించి ప్రతి రోజు గంటల గంటల మొబైల్ మాటల వలన ఉద్యోగులలో ఒత్తిడి పెరిగే అవకాశాలెక్కువ. అవసరం మేరకు మొబైల్ మాటలు, వ్యక్తిగతంగా చేసే పర్యవేక్షణలు చక్కటి ఫలితాలు ఇస్తాయి. గంటల కొద్దీ మొబైల్ మాటల వలన సంస్థ ఉత్పాదకత పెరగక పోగా ఉద్యోగస్తులలో ఒత్తిడి పెరిగి శారీరక మానసిక రుగ్మతలకు దారి తీయవచ్చు.

మీడియాలు: ఫోర్త్ స్టేట్ గా చెప్పబడే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలు ఈ ఫబ్బింగ్ సంస్కృతికి వ్యతిరేకంగా విస్తృతమైన అవగాహన మరియు మానవ సంబంధాల విశిష్టతల గురించి ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ముగింపుగా కాలానికి తగ్గట్టుగా మారే శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాలను ఆహ్వానించాల్సిందే, వాటి అవగాహన పెంచుకోవాలసిందే తప్పు లేదు తప్పు కాదు! కానీ ఇవన్నీ మానవ ప్రత్యక్ష సంబదాలను పణం పెట్టి మాత్రం కాదు. మనిషి స్వతహాగా సంఘజీవి మొబైల్ మాటల జోష్ కంటే కూడా మనిషి ప్రత్యక్ష మాటే మానవ జీవనగమ్యంలో భరోసా నింపుతుందనేది గుర్తించుకుందాం. ఆ దిశగా మనపై మనం నియంత్రణ కలిగి మొబైల్ లేదా సెట్స్ లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమతూల్యతతో వాడదాం. మానవ జీవన సంబంధాలను పరిపుష్టి చేద్దాం. అందుకే మనతరం, భావి తరాలకు ఆదర్శంగా ఫబ్బింగ్ సంస్కృతిని

వ్యతిరేకిస్తూ మనిషిని గుర్తిద్దాం, గౌరవిద్దాం, ప్రేమిద్దాం!




❖❖❖❖❖

## World Environment Day –Tuesday 5th June 2018




TREES for the FUTURE
PLANT TREES. CHANGE LIVES.



# అన్నమయ్య ఆరాధనోత్సవాలు

మూలం: శ్రీమతి సుకృతి నారాయణన్; తెలుగు అనువాదం: Dr తిరుమలై గిరిధర్

ఓం నమో వెంకటేశాయ!



ఈ నెల 20వ తారీఖున సిడ్నీ అన్నమయ్య బృందం Helensburg గుడి లో శ్రీ తాళాపాక అన్నమయ్య జయంతి మహోత్సవాన్ని ఎంతో శ్రద్ధ తో నడిపించారు. సిడ్నీ అన్నమయ్య బృందము ప్రతి ఏటా లాగే 2018 లో కూడా ఒక 15 సంకీర్తనలను స్వామీ వారి సమక్షం లో భక్తి ఉత్సాహాలతో టి పాడారు. భూపాళం, మోహన, హిందోళము, వరము, సారమతి, కాపీ, కానడ,   ఆనంద భైరవి రాగాలలో అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు.

గురువుగారు శ్రీ గిరిధర్ గారు ఫ్లూట్ వాయిద్య సహకారం అందించారు. ఆ గోవిందుని కీర్తిస్తూ సామూహికంగా బృందగానము భక్తిపారవశ్యంతో  వారు ఆలపించిన కీర్తనలు ఆలయ సందర్శకులను ఆకర్షించాయి. మొదటగా వేంకటేశ్వర మరియు అన్నమయ్య ప్రార్ధన తో ప్రారంభమై, చివరిగా గోవిందుని హారతి మంగళం కీర్తనతో సమాప్తమైంది.

రెండువేల సంవత్సరంలో మొదలైన అన్నమయ్య బృందం ప్రతి సంవత్సరం ఉత్సాహంగా అన్నమయ్య కీర్తనలు గురువుగారు శ్రీగిరిధర్ గారి పర్యవేక్షణలో నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. అన్నమయ్య రచించిన 32,000 సంకీర్తనలతో ఇప్పటికి 12,000 సంకీర్తనలు అందు బాటులో ఉన్నట్టుగా మనకందరికీ తెలిసిన విషయమే. సిడ్నీ బృందం ఇప్పటికి దాదాపు 157 సంకీర్తనలను శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ఆలపిస్తున్నారు.

ఒక ప్రత్యేకత వచ్చే సంవత్సరం 2019 నాటికి అన్నమయ్య బృదం 20 వ వార్షికోత్సవం జరుపుకోబోతోంది.

ఓం నమో వెంకటేశాయ!



అలాగే ఈ నెలలో ఇంకా 13వ తారీకున Karpahavalli బృందం వారు ఏటేటా జరుపుతున్న శ్రీ పాపనాశం శివన్ మరియు శ్రీ కోటీశ్వర అయ్యర్ ల జన్మ దినోత్సవం జరుపు కున్నారు. 12 pm మొదలైన కార్యక్రమాలు 4:15 pm దాకా జరిగాయి. తరువాత 6 pm కు మద్రాసు (కర్ణాటక) కళా కారులైన శ్రీమతి అమృత మురళి (గాత్రం); శ్రీ R.K. శ్రీరామ్ (వయోలిన్) ;

శ్రీ బాలాజీ ( మృదంగం) గార్లు చక్కటి కచేరి వినిపించారు. Karpahavalli, 2007 లో మొదలై, స్థానిక యువ కళాకారులకెంతో పోషించి ప్రతి ఏటా కనీసం 2 major events arrange చేస్తారు.

ఈ ఏటా అందాజుగా ఒక 30 సిడ్నీ కళాకారులు వయోలిన్ మరియు మృదంగం support తోటి, శ్రీ పాపనాశం శివన్ మరియు శ్రీ కోటేశ్వర అయ్యర్ ల కీర్తనలను ఆలకించారు. మధుర మైన నవరస కన్నడ, నాటకురంజి, వరాళీ, శహన, సుచరిత్రం, ధీర శంకరాభరణం, లతాంగి, వలచి, సామ రాగాలలో మనో రంజకంగా కీర్తనలు ఆలపించారు.

చిన్న పిల్లలు - అంటే దాదాపు 8 ఏళ్ళ వయస్సు - నుండి senior citizens దాకా ఏంటో సంతోషంగా పాల్గొన్నారు. మన సిడ్నీ మహానగరం లో Purandara aradhana, Sydney Music circle, Sydney Music Festival, Youth Sangeetha Marg, Karpahavalli, Sydney Annamayya Brundam, Pallavi లాంటి సంస్థలు మన కర్ణాటక సంగీత కళను ఈ పాచ్యాత్యయ దేశం లో మనకందరికీ అందించడం మరి ఎందరో కర్ణాటక సంగీతాన్ని అభ్యసించుకోవడం మరి ఎంతో ఆనందించాల్సిన విషయం..




❖❖❖❖❖









❖❖❖❖❖

# టొమేటో బాత్

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

కావల్సిన పదార్థాలు: గ్లాసు బియ్యం, 6 ఎర్రగా వుండే టొమేటోలు, 2 బంగాళాదుంపలు, 1 కేరట్, 2 ఉల్లిపాయలు, పచ్చి బటానీలు, 6 చిక్కుడుకాయలు, తగినంత ఉప్పు, 2 చెంచాలు ధనియాలు, 2 చెంచాలు జీలకర్ర, కరివేపాకు, పోపు దినుసులు, 2 చెంచాలు ఎర్రకారం, 3 చెంచాలు MTR సాంబారు పొడి, చిటికెడు పసుపు.


తయారు చేసే విధానం:

పచ్చిబటానీలు, చిక్కుడుకాయ ముక్కలు బియ్యంలోనే వేసి అన్నం ఉడికించుకోవాలి.
బంగాళాదుంపలు, కేరట్ పెద్దముక్కలుగా తరిగి ఉడికించి ఉంచుకోవాలి.
టొమేటోలు కడిగి, నీళ్ళలో 5 నిముషాలు ఉడికించుకోవాలి.
మిక్సీగిన్నెలో ధనియాలు, జీలకర్ర, ఎర్రకారం, ఒక ఉల్లిపాయ, కరివేపాకు వేసి మిక్సీ చేసి, తరవాత ఉడికించిన టొమేటోలు కూడా వేసి మిక్సీ చెయ్యాలి.

మూకుడులో నూనె వేసి శనగపప్పు, ఎండుమిర్చి ముక్కలు, జీలకర్ర, ఆవాలు, కరివేపాకు వేసి వేగాక ఆలుగడ్డ ముక్కలు, కేరట్ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు వేసి దోరగా వేయించాలి. అందులో మిక్సీ చేసిన టొమేటో రసం పొయ్యాలి. తరవాత ఉడికించిన అన్నం వేసి ఉప్పు, పసుపు, MTR సాంబారు పొడి వేసి బాగా కలపాలి. పైన నెయ్యి వేసి కొత్తిమీర చల్లాలి.
తరవాత తింటే అద్భుతః!
ఉల్లి రైతా గాని, కొబ్బరి పెరుగు చట్నీ గాని, బూందీ రైతా గాని ఇందులోకి బాగుంటుంది.



❖❖❖❖❖



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Standard Time (AEST)

## JUNE 2018

Sri Vilambi Adhika Jyestha Ba Thadiya to Nija Jyestha Ba Vidiya

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Festivals & Holidays**<br>None – Adhika Maasam<br>11 – Queen's Birthday | **3**<br>Ba Chavithi 8:40<br>U.Ashadha 16:25<br>Va 20:57 to 22:46 | **10**<br>Ba Ekadasi 16:18<br>Revathi 3:38<br>Va 23: 8 to 0:42 | **17**<br>Su Chavithi 16: 6<br>Pushyami 10:53<br>Va 22:35 to 0: 2 | **24**<br>Su Ekadasi 8:16<br>Swathi 7:47<br>Va 13:48 to 15:31 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:52 16:53<br>8 6:56 16:52<br>15 6:59 16:52<br>22 7:01 16:53<br>29 7::01 16:55 | **4**<br>Ba Panchami 11:14<br>Sravanam 19:36<br>Varjyam Nil | **11**<br>Ba Dwadasi 14:27<br>Aswini 3: 2<br>Va 12: 3 to 13:34 | **18**<br>Su Panchami 13:24<br>Aslesha 8:49<br>Va 20: 4 to 21:34 | **25**<br>Su Dwadasi 9:18<br>Visakha 9:33<br>Va 13:53 to 15:37 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **Melbourne**<br>Sun Rise Set<br>1 7:27 17:08<br>8 7:31 17:06<br>15 7:34 17:06<br>22 7:36 17:07<br>29 7:37 17:09 | **5**<br>Ba Shasti 13:38<br>Dhanista 22:25<br>Va 0: 4 to 1:52 | **12**<br>Ba Triodasi 11:59<br>Bharani 1:36<br>Kruthika 23:36<br>Va 12:36 to 14: 4 | **19**<br>Su Shasti 11: 3<br>Makha 7:19<br>Va 14:58 to 16:30 | **26**<br>Su Triodasi 10:45<br>Anuradha 11:37<br>Va 17:47 to 19:33 |
| **WED**<br>R - 12:00 to 13:30 | | **6**<br>Ba Sapthami 15:41<br>Satabhisham Full<br>Va 6:20 to 8: 5 | **13**<br>Ba Chaturdasi 8:57<br>Rohini 21:16<br>Va 14: 3 to 15:29 | **20**<br>Su Sapthami 9:25<br>Pubba 6:16<br>Va 13:19 to 14:53 | **27**<br>Su Chaturdasi 12:40<br>Jyesta 14: 3<br>Varjyam Nil |
| **THU**<br>R - 13:30 to 15:00 | | **7**<br>Ba Astami 17: 2<br>Satabhisham 0:46<br>Va 7:40 to 9:23 | **●14** Nija Jyestam<br>Ba Amavasya 5:43<br>Mrugasira 18:37<br>Va 2:15 to 3:40 | **21**<br>Su Astami 8:13<br>Uttara 5:46<br>Va 14:15 to 15:51 | **●28**<br>Su Poornima 14:46<br>Moola 16:55<br>Va 15: 7 to 16:55 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **1**<br>Ba Vidiya 3:46<br>Moola 10:26<br>Va 8:39 to 10:26<br>Va 21:12 to 22:59 | **8**<br>Ba Navami 17:42<br>P.Bhadra 2:37<br>Va 12:35 to 14:15 | **15**<br>Su Padyami 2:12<br>Su Vidiya 22:40<br>Arudra 15:52<br>Va 2: 3 to 3:28 | **22**<br>Su Navami 7:41<br>Hasta 5:58<br>Va 14:11 to 15:50 | **29**<br>Ba Padyami 17:12<br>P.Ashadha 19:52<br>Va 3:42 to 5:30 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **2**<br>Ba Thadiya 6: 8<br>P.Ashadha 13:21<br>Va 22:22 to 0:10 | **9**<br>Ba Dasami 17:27<br>U.Bhadra 3:32<br>Va 15:35 to 17:12 | **16**<br>Su Thadiya 19:16<br>Punarvasu 13:18<br>Va 2:35 to 4: 1<br>Va 20:30 to 21:56 | **23**<br>Su Dasami 7:40<br>Chitra 6:37<br>Va 12:30 to 14:10 | **30**<br>Ba Vidiya 19:46<br>U.Ashadha 22:57<br>Va 4:54 to 6:42 |

satyanarayanam devam sukla varnam chaturbhujam |
sankha chakra gada padma vanamala vibhushitam ||



Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



**GENERAL PRACTICE**

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

# melbourne property expo

## IN SYDNEY

**Thurs 14th - Sun 17th June**

Rydges World Square Hotel,
389 Pitt St, Sydney



Photo taken at recently Central Equity completed housing estate.

MELBOURNE WORLD'S MOST LIVEABLE CITY
7 YEARS RUNNING !
2011-2017

## FREE MELBOURNE PROPERTY INFO SESSIONS

*"How to buy, lease & manage a Melbourne Property while living in NSW"*

***Discover...***

- What is driving Melbourne's population growth and the impact on housing.
- Why buy in Melbourne vs other Australian cities.
- How to buy with just 10% initial deposit and fixed price contract.
- Learn about 'One-stop-shop' property management services

***Plus: Major Bank in Attendance!***




## Get The First Look At Our Major New Southbank Release!

**1, 2 & 3 Bed Apartments**

from **$489,000*** (Off The Plan)

**Prime Southbank Location** - Walk to Crown Entertainment Complex, Royal Botanic Gardens, trains & trams, cafes, restaurants & more. **Easy access to RMIT & Melbourne University.** Extensive resident facilities and security features.

**Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT from AUSTRALIAN OWNED DEVELOPER

**PLUS:** Brand New Melbourne House & Land from $435,000*

Free 45 minute Presentations • Limited Seats • Up to 3 Sessions Daily

**BOOK: 1800 445 520**

Multilingual staff available, many Indian languages spoken

**melbournepropertyshow.com**

**CENTRAL EQUITY** 30TH YEAR CELEBRATION

AWARD-WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Prices as at 23/5/2018 until sold.